Reg. No. 1118. 316033 విడిపత్రిక అణ్ణర.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 31. ANDHRA PATRIKA, MADRAS. THURSDAY, 6 4 1944 No. 5

దివాపూరుకు శత్రుదృష్టి మళ్లింది

కోహిమాదాకా శత్రుసేనల సంచలనం

అస్సాం రంగమంతటా శత్రుసేనల తాకిడి



న్యూఢిల్లీ, ఏప్రిల్ 5:

ఇంఫాల్-కోహిమా రోడ్డున వున్న శత్రుసేనను కదపతేక పోతిమి. అస్సాం రంగమంతటా గూడా చాలాచోట్ల శత్రుసేనల తాకిడి బాగా తగిలింది. టిడ్డిం-ఇంఫాల్ రంగంలో మన సేనలు బాగానే శత్రువును వేధించినయి. ఇంఫాల్‌కు తూర్పునా, ఉత్తరానగూడా మనరక్షణ స్థావరములపై శత్రువు జరిపిన దాడి విఫలమైంది.

శత్రు శతఘ్నుల కెర అవుతూ పైనా సేనలు హోపాడుక్కో నదిని లాబాక్‌కు తూర్పుగా దాటి దక్షిణ ముఖంగా పురోగమిస్తున్నయి. 22 వ చైనాసేనలు లాబాక్‌కు దక్షిణంగా శత్రువుపై వత్తిడి తెస్తోంది. మనసేనలపై శత్రు శతఘ్ని వర్షం ఏమీ తగ్గలేదు.

2-వ పేజీ చూడుడు

పసిఫిక్‌లో అమెరికా ఆశ్రయాల నిర్మాణం

100 కోట్ల డాలర్ల వ్యయం

వాషింగటను, ఏప్రిల్ 4:

పసిఫిక్‌లో అగ్రస్థానాలలో ఆశ్రయాలను నిర్మించే నిమిత్తం 100 కోట్ల డాలర్ల వ్యయాన్ని పొందుపరచిన బిల్లును ప్రెసిడెంటు రూజవెల్టు నేడు ఆమోదించెను.

విషీ అధికారుల దౌష్ట్యం

బి. బి. సి. ప్రకటన

లండను, ఏప్రిలు 4:

ఆఫ్రికాలోని విషీపక్షపాతులను చంపి నందుకుగాను, ఆల్జీర్స్ ప్రభుత్వ పక్షపాతులను చంపివేస్తున్నామని విషీ అధికార్లు ఆల్జీర్స్ అధికార్లకు తెలియజేశారు.

పారిస్‌నగరంలో కాఫీహోటళ్ళలో, వినోదగృహములలో దేశభక్తులనుబట్టి పోలీసులు హింసిస్తున్నారని బి. బి. సి. ప్రకటిస్తున్నది.

బంగారపు దొంగనిల్వలు

జనరల్ స్మట్స్ ఖండన

కేప్‌టవున్, ఏప్రిల్ 4:

బంగారపు దొంగనిల్వలను ఆరికట్టడానికి తాను చర్యను ప్రభుత్వం తీసుకుంటుందని జనరల్ స్మట్స్ రాత్రి శాసనసభలో ప్రకటించెను. దొంగ నిల్వల విషయమై బ్రిటిషుప్రభుత్వం సైతం చింతాక్రాంతమై వున్నదని ఆయన తెలియజేసెను.

పసిఫిక్‌లో శత్రుఓటమి

శత్రుసైనికుల మొండిపట్టుదల

బోగెయిన్విల్లీలో మిత్రసేనల విజయం

నైరుతి పసిఫికురంగం, ఏప్రిలు 4:—

బొగెయిన్విల్లీలో జపానుఓటమి పూర్తి అయిందని ఒక అధికారి యిక్కడి తెలిపెను. ఎంప్రెస్ అగస్టా ఆఘాతంవద్ద ప్రాణానికి కూడా తెగించి మొండిపట్టుదలతో మిత్రస్థావరాలపైకి యిరవల దాడి సలుప యత్నించిన శత్రుసేన పూర్తిగా పంచలైనదని వారు తెలిపిరి.

శత్రుసేన సంహారకార్యము ఎన్నటికి వినవంత దారుణముగా జరిగినప్పటికీ జపానుసైనికులు దానిని లక్ష్యంచేయక ఎంప్రెస్ అగస్టావద్ద ప్రాణానికి తెగించి మిత్రసేనలమీదికి ఉరుకుట మానకున్నారని ఒక న్యూజీలాండు యుద్ధవిలేఖరి తెలిపెను. ఇచ్చట జపానుసైనికులు విశేషముగా హతులు అగుచున్నారు. ఇప్పటికి వారు సుమారు 5000 మంది చంపబడి యుందురు.

బుకారెస్టుపై బాంబులు

లండను, ఏప్రిల్ 4:

మిత్రవిమానాలు నేడు బుకారెస్టులోని సైనికలక్ష్యాలను బాంబుచేసెను. రొమేనియా ముఖ్యపట్టణంమీద యిదియే మొదటి విమానదాడి. జర్మనులు రష్యా రంగానికి సప్లయిలు తీసుకొని పోవుటకు యీ స్థలం ముఖ్యమైన రైల్వే కేంద్రము. రాయిటరు.

ఈడెన్ రాజీనామా?

కామన్స్‌నాయకుడుగా మాత్రం వుంటాడు

క్రాన్‌బోర్నుప్రభువుకొత్త విదేశాంగమంత్రి

లండను, ఏప్రిలు 4:

ఈడెన్ విదేశాంగమంత్రిపదవికి రాజీనామా ఇచ్చేయాట ఖాయమేనని నమ్మకంగా చెబుతున్నారు. కొన్నాళ్లవరకు మాత్రం అధికారిత్వా ప్రకటన వెల్వడదు

ఈడెన్‌స్థానే క్రాన్‌బోరన్ ప్రభువు ఆ పదవిని స్వీకరిస్తాడనిఅనుకుంటున్నారు.

ఇరవైమంది ఈడెన్ మంత్రివర్గంలో ఒక సభ్యుడుగా, కామన్సుసభా నాయకుడుగా వుంటాడు. దేశసంరక్షణఉప మంత్రిపదవి నొకదానిని కల్పనజేసి, ఈడెన్ కియవచ్చునని కూడా వినికిడి.

అంఫోని ఈడెన్ విదేశాంగమంత్రి పదవిని వదలిపెట్టేది తథ్యమనే భావించవచ్చునని న్యూస్ క్రానికల్ రాజకీయ వ్యాఖ్యాత ప్రకటిస్తున్నాడు.

ఈడెన్ పత్రికయనినను 'యూర్కైసెస్ పోస్టు' సంపాదకీయంలో సైతం ఇదేధోరణి. ఈడెనుకు ప్రస్తుతం గల రెండుపదవులలో వదలిపెట్టేట్టుంటే విదేశాంగమంత్రిపదవినే ఆయన వదలిపెడతాడని ఆ పత్రిక సూచిస్తున్నది. రెండు పదవులను నిర్వహించడం ఆయనకు చాల కష్టంగా వున్నదనికూడా పత్రిక తెలియజేస్తున్నది.

ఈడెనుకు గల రెండవపదవి కామన్స సభానాయకత్వం. ఈ విషయమై న్యూస్ క్రానికల్ వ్యాఖ్యాత ఈవిధంగా వ్రాస్తున్నాడు. "పార్లమెంటులో ఇటీవల డిసిప్లిన్ కొంతశ్రద్ధందనిప్రభుత్వంభావిస్తున్నది కామన్సుసభకు యుద్ధమంత్రివర్గానికి ఇప్పటికన్న ఎక్కువ సామీప్యం వుండవలెనని ప్రభుత్వం యోచన చేస్తున్నట్లున్నది"

క్రాన్‌బోరన్ స్వతంత్రుడు

ఈడెన్‌స్థానే రాగల క్రాన్‌బోరన్ విషయమై 'న్యూస్ క్రానికల్' వ్యాఖ్యాత అభిప్రాయ మిది, "క్రాన్‌బోరన్ నియామకం సాధారణంగా అందరికీ సంతృప్తికరంగానే వుంటుంది. ఆయన అనుభవజ్ఞుడు, ఆయన ఔచిత్య మెరిగినవాడు, ధైర్యశాలి. ప్రధానమంత్రికేగాదు, మరెవరికేగాదు, చెప్పచేతలలో వుండే మనిషికాడు."

అహ్మదాబాదు కొత్త పురపాలక సంఘం

అహ్మదాబాదు, ఏప్రిల్ 3.

19 నెలలపాటు రద్దు అయి యుండి యిపుడు కొత్తగా ఎన్నికలు జరిగిన అహ్మదాబాదు పురపాలక సంఘంయొక్క అధ్యక్షుని యెన్నికలో కాంగ్రెసు అభ్యర్థి యం. సిపాగారు ప్రత్యర్థి ముస్లీంలీగు సభ్యుడైన పన్ ఎమ్. బి. కాంద్రిగారిని 50-11 ఓట్లతో ఓడించివిరి.

డా॥ హరిప్రసాద్ గారు (కాంగ్రెసు) ఉపాధ్యక్షుడుగా యెన్నుకోబడిరి. వారు ముస్లింలీగు సభ్యుడైన హెమిన్ గారిని ఓడించిరి. కాంగ్రెసు పార్టీవిధాన మనుసరించి తనపార్టీవారు పురపాలక కార్యనిర్వహణలో పాల్గొనరని సూచించిరి.

స్త్రీపురుషులకు సమాన వేతనాలు

పార్లమెంటులో తిరిగి చర్చ

లండను, ఏప్రిల్ 4:

పనివారలకు స్త్రీలకు పురుషులకు సమానంగా పనినిబట్టి జీతం నిర్ణయించే సంగతి మళ్లీ పార్లమెంటులో పబ్లిక్ సర్వీసుల వేతనముల చర్చ సందర్భంలో వచ్చింది. పబ్లిక్ సర్వీసు ఉద్యోగుల వేతనములను గురించి సభలో చర్చకు ఏర్పాటుచేయవలెనని 116 గురు సభ్యులు కోరినారు. ఇందరు సభ్యులు కోరుతున్నారు గనక వీలైతే చర్చ ఏర్పాటుకాగలదని చర్చిల్ ప్రకటించెను.

"అయితే ఈ వ్యాయం తిరిగి విశ్వాస ప్రకటనకాండ వుండదుగదా?" అని లేబరు పార్టీ సభ్యుడు షిన్వెల్ ప్రశ్నించెను.

పార్లమెంటులో గల మూడు పార్టీల మద్దతు గలిగిన జాతీయప్రభుత్వమైనప్పటికీ, అది తలపెట్టిన శాసనములను చేయించడంలో దానికి, సాధారణమైన పార్టీ ప్రభుత్వానికి భేద మేమీ వుండరాదు.

యుద్ధంలో మరణాలు:

చర్చిల్ ప్రకటన

లండను, ఏప్రిల్ 4:

యుద్ధంలో మొదటి నాలుగు సంవత్సరాలలో బ్రిటిషు సామ్రాజ్యానికి చెందినవారు మరణించినవారు, గాయపడినవారు అంతా కలిపి మొత్తం 6,67,000 మంది అని నేడు కామన్సుసభలో చర్చిల్ ప్రకటించెను.

ఇందులో భారతీయులు మరణించినవారు 8912 మంది అనీ, 1,32,30 మంది గాయపడిరనీ అంచనా తేలింది.

బ్రిటిషువారు 1,20,000 మరణించారనీ, 9,3662 మంది గాయపడ్డారని అంచనా తేలింది.

మొలొటోవ్ ప్రకటన: చర్చిల్ సంతృప్తి

మొలొటోవ్ ప్రకటన ముఖ్యంగా మాస్కో ఒడంబడికకు సంబంధించిన భాగం బహు బాగా వున్నదని చర్చిలు నేడు కామన్సుసభలో ప్రకటించెను. సంయుక్త యుద్ధకృషికి ఈ ప్రకటన మిక్కిలి దోహదం కాగలదని ఆయన చెప్పెను.

జపానుదాడి పట్టుదలతో జరిగెను

"కాని తరిమివేయగలము"

భారతసేనాని ప్రకటన

మదరాసు, ఏప్రిల్ 4:

బర్మాలోని మిత్రసేనలు జపానుదాడిని నిరోధించి తరిమివేయగలవను విశ్వాసమును భారత సర్వసేనాని జనరలు సర్. క్లాడు అకిన్‌లేకుగారు వార్తాపత్రికలలో నిన్నను సైనికోద్యోగులకు ఉపన్యసించుచు తెలిపిరి. యుద్ధరంగపరిస్థితులను క్రోడీకరించుచు, వారు యిట్లు తెలిపిరి:—

"జపానీయులు పట్టుదలతో ముందుకు త్రోసికొని వచ్చినను యిప్పుడే మన సేనలు వెనుదొక్కనగల్గిరి. మనసేనలు బాగుగ శిక్షణ పొందియున్నవి. వారికి బదులీసేనలుగూడ మంచిశిక్షణ పొందినవే. వారి పరికరాలుగూడ బాగానే యున్నవి"

ఇటలీ యుద్ధమున ప్రతిష్టంభన

లండను, ఏప్రిలు 4:

గాస్లిగూథో లోయలో నదిమీదుగా ఉభయపక్షములవారు ఫిరంగులు తీవ్రంగా ప్రేల్చుటవల్ల ఆప్రదేశమంతా పొగతో నిండిపోయెను. ఫిరంగి కాల్పులు తీవ్రంగా నుండెను. ఈకార్యమున మిత్రసేనలదే పైచేయి గా నున్నది కాసినోలోకూడా మిత్రరక్షణమీద శత్రుశతఘ్నుల కాల్పులు యింకా సాగుచున్నవి. పెట్టసేనల పోరు మందగించియున్నది.

ఆంజియోసముద్రాగ్రమున సామాన్య ఫిరంగుల కాల్పులు తప్ప విశేషసంచలన మేమీ లేకుండెను. సహకార సంచలన ముండెను.

లిట్టోరియోకు పశ్చిమమున మిత్రపహరాదర మొకటి శత్రుస్థావరంలోనికి రెండు మైళ్లదూరమువరకు చొచ్చుకొనిపోయెను కాని తరువాత వెనకకు రావలసివచ్చెను.

కొందరు ఇటాలియను ఫాసిస్టు సైనికులు జర్మనులతోచేరి పోరాడుచున్నట్లు నిర్ధారింపబడిరి. ఇటాలియనులు ప్రత్యేక దళములుగా గాకుండా జర్మను దళాలలో చేర్చబడియున్నారు. కొందరు ఇటాలియను ఆకాశచ్ఛత్రయోధులు జర్మనసైనికుల గుర్తులను ధరించి యుండినట్లు తెలియవచ్చెను.

రాయిటరు

రుమేనియాలో రష్యన్లు కాలూనుకున్నట్టే

టార్నోపోల్ చాలాభాగం రష్యనుల వశం

ఒడెస్సాకు సమీపంలో రష్యన్ సేనలు

మాస్కో, ఏప్రిల్ 5:

కొనీవ్ సేనలు రుమేనియాలో 15 మైళ్లు నడచినయి. డరోహోయినుంచి జస్సీ వరకు 60 మైళ్లు. ఇంత విస్తార ప్రదేశాన ప్రుత్‌నది మించి రష్యన్లకు సప్లయిలు అంచెలంచెలుగా చేరుతున్నయి. రుమేనియాలో రష్యన్లు బాగా కాలూనుకొన్నట్టే. రష్యనులు జస్సీకి పోయే రోడ్డును పట్టుకున్నారు. విమానదళం సహాయంతో రష్యనుసేనల పురోగమనాన్ని నిలువరించుటానికి జర్మనుసేనలు భీకరంగా పోరుతున్నాయి అని రాయిటర్సు ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు.

టార్నోపోల్ చాలాభాగం రష్యనుల వశమైందని సోవియటుప్రకటన తెలుపుతోంది డబ్నోకు పశ్చిమంగా 30 జనావాసాలు పట్టుబడినయి. టార్నోపోల్‌లో శత్రుసంహారానికి భీకరమైనపోరు జరిగింది. ఆఖరిమనిషి దాకా టార్నోపోలును రక్షించవల్సిందేనని హిట్లరు హుకుం జారీచేశాడని పట్టుపడిన ఖైదీలు అంటున్నారు. స్కాలా ప్రాంతాన సంహారకార్యం కొనసాగుతోంది. ఒడెస్సామార్గాన పురోగమనం యథావిధిగా జరిగిపోతోంది. రజడల్ నాయారైల్వేజంక్షనుకు రష్యన్లు రెండున్నర మైళ్ళల్లోనే వున్నారు.

ఒడెస్సా ప్రధానరక్షణ శ్రేణులకు 5 మైళ్లల్లోకి రష్యన్లు వచ్చారు. వాయవ్య రహదారిని రష్యనులు భేదించారంటే శత్రువు తప్పించుకోటానికి డ్నిస్టరుముఖద్వారమార్గం తప్పితే గత్యంతరం వుండదు. ఈశాన్యదిశనుంచీతూర్పుదిశనుంచీగూడా ఒడెస్సాపై రష్యనుసేనలు కమ్ముకుంటున్నయి. దక్షిణరంగంలో రెండు ప్రాంతాల పోరు ముమ్మరంగా సాగుతోంది. టార్నపోల్‌లో ఇంటింటికీ ముష్టాముష్టీ బాహాబాహి పోరు సాగుతోంది. మూడు రోజుల్లోనూ 3 వేలమంది శత్రువీరులు వీరస్వర్గమందారు. స్కాలాదగ్గర తప్పించుకోవలెనన్న శత్రుప్రయత్నాలు విఫలమైనయి. హాటిన్, పట్నం రష్యన్‌వశమైంది. కిషినెవ్‌మార్గాన ఇవెర్బనా, మరి 30 జనావాసాలు, ఒడెస్సామార్గాన ప్రుంగాల్ కాస్టెల్‌నోవా పట్నాలు రష్యనులు పట్టుకున్నారు. ఇతరరంగాల్లో చెప్పదగిన విశేషాలు లేవు. ఏప్రిల్ 3 వ తేదీన 31 టాంకులు, 79 శత్రువిమానాలు నష్టమైనయి.



ప్రుత్‌నది మించివచ్చే అంగబలంతో, ఒకవంక పురోగమనం సాగుతోంది. ఇంకోవంక జెస్సీ పాలిమేరలలో కొనీవ్ సేనలు పోరుతున్నయి. స్లాస్టిపద్ద నూసెగనులకై కొన్ని సేనలు పోతున్నయి. జుకోవ్ సేనలు లోవ్‌కు 40 మైళ్లల్లోకి వచ్చిపడినయి. ఇల్లా అన్నిరంగాల్లోనూ రష్యన్లు సమరవాతుర్యాన్ని ప్రదర్శిస్తున్నారు.

పోలిషుప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పోలిషు రహస్యసేన పోలండులో రష్యనులతో సహకారం చేస్తోందని లండనులోని పోలిషుప్రభుత్వప్రకటన తెలుపుతోంది.

జపాను యుద్ధనావల ముఠా

పూచోరేవునుండి దక్షిణంగా వెళ్లెను

లండను, ఏప్రిల్ 4:

పూచోరేవు బయట ఆదివారంనాడు లంగరు వేసియుండిన జపాను యుద్ధనావల ముఠా సోమవారం వేకువజామున దక్షిణంగా వెళ్లిందని చుంకింగు రేడియో యీ రాత్రి దెలిపెను. (రాయిటరు.)

ఇండియాలోనున్న ఆఫీసరులు సైనికుల పనికూడ యుద్ధరంగంలో పనిచేస్తున్న వారిపని ఎంత ముఖ్యమయినదో అంత ముఖ్యమయినదే.

సేనాని దక్షిణ ఇండియాలో సైనిక దళములున్న 3500 మైళ ప్రాంతంలో సంచారం చేయుచు చెన్నరాష్ట్రి ఉత్తర భాగం కేంద్రాలను మాచినపుడు వాలేగులలో పైవిధంగా ఉపన్యసించి నిన్న సాయంత్రం మదరాసు వచ్చుటతో ఆ సంచారం ముగించిరి.

సైనికుల బసలను, వంటగదులను, వినోదశాలలను అన్నిటిని సేనాని స్వయంగా చూచి మెచ్చుకొనెను.

విశాఖపట్నంలో రామస్వామిపతి అధ్యక్షతను యుద్ధసైనికుల వినోదసంఘంవారు నృత్యప్రదర్శనం చేయుచుండగ చూచి, వారికృషిని మెచ్చుకొనిరి.

జపాను యుద్ధనావల ముఠా

పూచోరేవునుండి దక్షిణంగా వెళ్లెను

లండను, ఏప్రిల్ 4:

పూచోరేవు బయట ఆదివారంనాడు లంగరు వేసియుండిన జపాను యుద్ధనావల ముఠా సోమవారం వేకువజామున దక్షిణంగా వెళ్లిందని చుంకింగు రేడియో యీ రాత్రి దెలిపెను. (రాయిటరు.)

వస్త్రవిక్రయనియమాలు

టెక్స్టైల్ కమిషనరుకి అధిక అధికారాలు

బొంబాయి, ఏప్రిల్ 4:

ప్రభుత్వ ప్రకటన యిట్లు గలదు:—

మిల్లుయజమానుల పద్దతుండి, టోకు వ్యాపారస్తుల పద్దతుండి సరకు నిలువ ఎంతియున్నదో సమాచారం రప్పించి, దానిని తాను సూచించిన వర్తకులకే విక్రయించాలనికోరుటకు టెక్స్టయిలు కమిషనరుకి అధికారం యివ్వవలసిందని వస్త్రాల కంట్రోలుబోర్డు అధ్యక్షులు తాకర్సీగారు సూచించినందున అట్లు చేయబడెను. వర్తకులు మిల్లుయజమానులు అధికధరలకు రహస్యవ్యాపారం చేయకుండుటకై యిట్లు చేయబడెను. కమిషనరు నాలుగైదు మిల్లులపై చర్యదీసుకొని వారి సరకు అమ్మకుండా బందుచేసిరని సభలో తెలుపబడెను. పరిశ్రమల ప్రతినిధులు దొంగవ్యాపారాన్ని అణచివేయుటకు అన్ని విధాలా తోడ్పడెదమని చెప్పిరి. ఎంత పెద్ద వ్యాపారస్తులయినా సరే తప్పుచేస్తే శిక్షించుటకు బోర్డు అధ్యక్షుని అనుమతిపై కమిషనరుచేయు చర్యలకు వారు తోడ్పడెదమనిరి.

లాభాల విభజన

టెక్స్టయిలు కంట్రోలు బోర్డుసభ 4వ తేదీన బొంబాయిలో జరిగినపుడు వస్త్రవిక్రయంపన్ను, ఆక్టరాయిపన్ను మున్నగు స్థానిక సుంకములు ప్రభుత్వంవారు నిర్ణయించిన ధరలు లాభాలుచేరక ప్రత్యేకంగా నుండాలని నిర్ణయించిరి.

కొండప్రదేశాలందు, లోభాగపు పురాలందున్న విక్రయశాలల్లో ధరలు అదనపు రవాణాఖర్చులు చేర్చి నిర్ణయించుట కంగీకరించబడెను.

ప్రకటన

ది ఆంధ్ర సిమెంటుకంపెనీ లిమిటెడ్, బెజవాడ.

31-12-1943 తేదీలో అంతమయ్యే అర్థసంవత్సరమునకు కంపెనీకి వచ్చిన నికర లాభములో నుండి కొంత మొత్తమును ప్రిఫరెన్సు షేరుదారులకు ఇవ్వవలసిన బకాయి ప్రిఫరెన్సు డివిడెండుగా ఇచ్చివేయుటకు ఇన్‌టరమ్ డివిడెండును కంపెనీ డైరెక్టర్లు తీర్మానించిరని తెలుపుటకు సంతోషించుచున్నాను.

15-3-44 తేది నాటికి కంపెనీ ప్రిఫరెన్సు షేరు రిజిష్టరులో రిజిష్టరు కాబడిన ప్రిఫరెన్సు షేరుహోల్డరులకు 15-4-44 తేది నుండి డివిడెండు పంపబడును.

ఆర్. కె. యన్. గజపతిరాజు,
మేనేజింగు డైరెక్టరు.

నోటీసు

1-4-44 తేదీనుండి శ్రీ టి. వి. కృష్ణారావుగార్ని, బళ్లారిలో మా న్యూసువెండరుగా శ్రీ భక్తవత్సలం నాయుడుగారి స్థానే నియమించినాము.

* * *

ది 1-4-1944 తేదీ నుండి బి. ఆదిశేషయ్యగారిని బాపట్లలో మా న్యూస్ వెండరుగా శ్రీ యల్. వి. మనోహరరావుగారిస్థానే నియమించినాము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

డైమండ్ రెడీ అద్దకములు

అన్నిరంగులరోడ మీగుడ్డలను ఇంటివద్దచాకిలో దక్కారంగు అద్దకం వేసికొనుడు ఏ 16 మిళ్ల రైనను రు 4/- చొ వీ పి పి గా పంపబడును

DIAMOND SOAP CO., BOMBAY 4.

రిపబ్లికన్ స్టీట్ (ఆంగ్లము)

మె రు. 0-4-0.

హోమియోపతి వైద్యశాస్త్రము

తెలుగున తేటతెల్లముగ వ్రాయబడినది.

మె రు 1-0-0

సూక్ష్మదర్శిని సూక్ష్మవైద్యము

1-వ భాగము పంచ్రెండు లవణములతో అన్ని వ్యాధులును చికిత్సచేయవచ్చును మె రు 1/-

రచయిత:-మల్యాల శ్రీ మాధవరావుగారు, బి ఏ., సూర్యాపస్మార సంబంధములగు వ్యాధులు అద్భుతరమగు చికిత్స

హోమియోపతి మెడికల్ హాల్,

పిఠాపురము. (తూర్పుగోదావరి)

బహుమానము రు. 1,000.

మెనో లైఫ్ పిల్సు అనేకరోజులుగా నిలిచి పోయిన ఋతుస్రావమును ఒకేదినములో చక్కపరచును. మె రూ. 5-8-0 మెనో లైఫ్ స్పెషల్ ఋతుస్రావమును వెంటనే తేలచ్చుశక్తిగలది మె రు 12-4-0 గ్యారంటీ. సాంబ. 2 నం॥ తాత్కాలికముగా గర్భనిరోధానికి గొప్ప ఔషధము మె రు 5-4-0 నిరంతర గర్భనిరోధ మునకు రు 10-4 వీటివల్ల గుణములేదని నిరూపించువారికి రూ 1000 బహుమానము.

KAVIRAJ L. SINGHA, (A.P.M.)
Gawalmandi, LAHORE, 3 (2-91)

ఉచితము

గాఢంగా నిద్ర పట్టుటకు

అద్భుతమైన శాస్త్రీయ పరిశోధన

మా "వెట్టన్" వాసన చూచినచో గాఢంగా నిద్రపట్టుతుంది. రెండుగంటలవరకు మెలకువరాదు. రెండుగంటలలోపుగా మేలుకోవాలంటే "యాక్షన్"ను వాసన చూపాలి ఇది వాని చేయవు.

"వెట్టన్", "యాక్షన్" కొనువారికి అందమైన యువతుల ఆర్టుఫోటోల సెట్టు పంపబడును. వెట్టన్ సీసా రూ. 2-15-0, యాక్షన్ రూ. 2-15-0. పోస్టేజి వేరు. 3 (2-69)

AMERICAN MAGIC HOUSE,
(A. P.) Halqa No. 22, Amritsar.

నెరసిన వెంట్రుకలు

పోగొట్టుకొనుడు

"నిపలైన్ హైరాయిలు" (రిజిస్టర్డు)

వెంట్రుకలు నెరుపెక్కినవనే, అమాంతంగా నల్లగా నిగనిగలాడునట్లు చేయును వారం 10 రోజులకు పైగా దక్కగలదే వాడకపు విధానము చేయుట సులభం ఇందులో నెరుపుకంటే విడిగా వాడాలి ప్రత్యేకము ఇద్దరి వాడకం ప్రకారం రూ 3-4/-లు, ఇద్దరికి రు 2/- మూడుసార్లకంటే పోస్టేజి ఉచితం.

ఏజంట్లు—అప్పా ఆంకో,

28కి, హైనాబజారుగోడ్డు, మద్రాసు.

స్టాకిస్టులు.—సి. డి. సేన్, 2, బంసర్ వీధి, మద్రాసు. న్యూ స్టోర్, తిరుపతి.

కుష్ఠు, బొల్లి పైగైరా

మేహమచ్చలు, సెగ, సవాయివ్యాధులకు గ్యారంటీ చికిత్స: క్యాటలాగు ఉచితము.

జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో. (రిజిస్టర్డు) గోపాలపురం, తూ॥ గో॥ జిల్లా.

ఘనసారచందిని

ఎరుపు, పసిమి, తెలుపుగల శరీరము, మూత్రపు మంట, స్త్రీల కుసుమవ్యాధులకు పత్రాయుధం. అనుపానమునకు చందిని ఆత్తరు సహా పెట్టు రు. 2-1-0. పోస్టేజి రు. 0-9-0.

పి. శి. ఏ. అందు కంపెనీ,

ఆయుర్వేద సమాజం. పెరిచేపి. నెల్లూరుజిల్లా. మదరాసు బ్రాంచి —7, శీకుమొదలియిది, జార్జిటౌను, పెరిస్టు టాకీస్ ఎదుటగ

లివర్పూల్

పిల్లల కడుపులో చదువు

గంటల పంచాంగం

తారణ సం॥ చైత్ర శు॥ త్రయోదశి
1944 సం॥ ఏప్రిల్ 6 గురువారం

శు॥ త్ర సా 7-28 పుబ్బ ప 1-29 వర్జ్యం రా 9-30 మొ 11-16 శు.

శు॥ చతుర్దశి ఏప్రిల్ 7 శుక్రవారం

శు॥ చతు రా 9-20 ఉత్త సా 4-1 వర్జ్యం రా 1-30 మొ 2-55 శు.

ఆంధ్రపత్రిక

తారణ సం॥ చైత్ర శు॥ త్రయోదశి
గురువారము

పంతులుగారు

కన్నుమూసి కన్ను తెరచి నంతట్లో కాలమెంతవేగంగా పరిభ్రమించింది! మా పంతులుగారు ఈశ్వరసాయుజ్యంచెంది అప్పుడే ఆరుహేమంతాలు గడిచినవా? మా పంతులుగారి దివ్య మంగళవిగ్రహం మా కండ్లకింకా కనుపిస్తూనే వుంది. మా పంతులుగారి దివ్యవాణి మా వీనులకు వినుపిస్తూనే వుంది. మా పంతులుగారు మాతో లేరన్నమాట విశ్వసనీయంగా తోచటంలేదు!

ఐనప్పటికీ, నేటి కారేండ్లక్రితం, బహుధాన్యసంవత్సర చైత్రశుద్ధ ద్వాదశీ పవిత్రఘడియల్లో కారణ జన్ములైన శ్రీ దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు ఇహలోకయాత్ర చాలించారన్నమాటను కాదనలేము. నేడు మాకూ, మా పారకమహాశయులకూ, యావదాంధ్రదేశానికూ కూడా పర్వదినం.

మహనీయుల గొప్పతనాన్ని వారి జీవితకాలంలోనే గుర్తించడం అంత సుకరమైన పనిగాదు. అతి సన్నిహితత్వంచేత కూడా వారి నిజప్రభావాన్ని సమగ్రంగా గ్రహించలేక పోతాము. నాగేశ్వరరావు పంతులుగారితో భౌతిక సంబంధం దూరమైన కొద్దీ ఆంధ్రదేశం అసమానమూ, సర్వతోముఖమూ అయిన వారి దివ్యశక్తిని గుర్తించగలుగుతూ వుండటంలో ఆశ్చర్యం లేదు.

నాగేశ్వరరావు పంతులుగారు మూర్తీభవించిన ఆంధ్రతేజం. మనోవాక్కాయముల అహర్నిశలూ వారు ఆంధ్రజాత్యభ్యుదయాన్నే లక్షిస్తూ, కామిస్తూ వచ్చారు. చిరకాల సంవర్ధితమైన ఆంధ్రవ్యక్తి ఆంధ్రప్రజలలో ప్రతిష్ఠమై వున్నదనీ, ఆంధ్రుల శీలం సరళమూ, సాహసికమూ, ఉదారమూ, ఉద్రేకపూరితమూ, వికాసయోగ్యమనిన్నీ, స్వయంతరణంచేత ఆంధ్రజాతి పునరుజ్జీవనం గాంచి, స్వీయ విజ్ఞాన ప్రతిభలను లోకానికి ప్రకటించవలసి వున్నదనీ పంతులుగారు భావిస్తూ వచ్చారు. నిర్వీర్యమైన ఆంధ్రజాతిని వీర్యవంతంగానూ, పౌరుషవంతంగానూ, వైతన్యయుతంగానూ చేయటానికి రాజకీయపరాధీనత అడ్డుతగలడంచేత, ఆంధ్రోద్యమంతోబాటు, దేశస్వాతంత్ర్యసమరారాధనకు కూడా తమ జీవితాన్ని అంకితం చేశారు. స్వజాతీయ సంస్కారానికి అనుకూలమైన విజ్ఞాన ప్రాపణమే సకల జాతులకు సహజమైన తరణోపాయ మని వారు దృఢంగా నమ్మి, తదనుకూలంగా దేశసేవలోనూ మానవసేవలోనూ నిమగ్నులైనారు.

శ్రీ నాగేశ్వరరావు పంతులుగారు సాత్వికులలో సాత్వికులనీ, సరళహృదయులనీ లోకమెరుగును. పంతులుగారి వైరాగ్యభావం కూడా విలక్షణమైనదే. ధర్మార్థకామమోక్షములు చతుర్విధ పురుషార్థాలకోసం వారు శ్రమించారు. కాని, 'ధర్మార్థకామములు ఒడ్డాంటిని బాధింపకుండ ఉచితకాల విభక్తములుగా జేసి సేవించిన' కర్మఠులు శ్రీ పంతులుగారు. అందుచేతనే సకల వ్యవస్థల యందునా బాహ్యసాధనాలనాశ్రయించుతూవుండే సమయంలోకూడా తమ లక్ష్యాన్ని అంతర్ముఖంచేసి తరించారు.

దేశోద్ధారకుని అభిరుచి, అభినివేశాలు బహుముఖమైనవి. కళ, సారస్వతం, పరిశ్రమ, వర్తకం, దేశాభ్యుదయానికి తోడ్పడే ఏ వ్యాపారమైనా, ఏ కార్యకలాపమైనా వారి అభిమానాన్ని చూరగొన్నదే. వీరి నాయకత్వంలో ఇదొక విశిష్టత. ఐహికాముష్మికములనూ, ఆధ్యాత్మికాధిభౌతికములనూ సమన్వయపరచి, భూమిని స్వర్గధామంగా జేసి, పరహితజీవనమే తమ వ్రతంగా పెట్టుకొని జీవితం గడపిన శ్రీ నాగేశ్వరరావు పంతులుగారు చిరంజీవులనే చెప్పనొప్పు. ఆంధ్రజాతి మనివుండు నంతవరకు పంతులుగారి యశశ్చంద్రికలు ఆంధ్రావని వ్యాపించి యుండగలవు. ఆంధ్రాభ్యుదయమూ, భారతసౌభాగ్యమూ, జగత్కల్యాణాలే అట్టి ప్రేమమూర్తులకూ, విశుద్ధవర్తనులకూ, అజాతశత్రువులకూ జీవన్ముక్తులకూ లోకమర్పించగల దివ్యోపాయనం.

లోకోద్ధరణ సంఘము-భారతదేశము

అసెంబ్లీలో చర్చ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 4:

గత నవంబరుమాసమున వాపింగుటనులో సంతకమైన లోకోద్ధరణసంఘపుపత్రం బడికపట్ల అనుమతి తెలియ జేయుట కు గావింపబడిన ప్రతిపాదనపై అసెంబ్లీలో నేడు చర్చ జరిగెను.

వాణిజ్యసభ్యుడు సర్ అజీజుల్ హక్ గారు మాట్లాడుతూ లోకోద్ధరణ సంఘం యొక్క ఉద్దేశ్యములు అనులలో పెట్టుటకు అవసరమగు కార్యసంస్థను మాత్రమే నెలకొల్పుటకు సంతకందార్లుఅంగీకరించారని ఆ కార్యములలో ఇండియా పాల్గొనడమోలేక మానడమో అసెంబ్లీతీర్మానించవచ్చుననియు నుడివిరి.

లోకోద్ధరణ సంఘానికిసంబంధించే యే సంస్థకైనాగాని భారత ప్రతినిధులను నియమించ వలసినపుడు ఆ పేర్ల విషయమున శాసనసభల ఆమోదం తప్పకయుండాలని శ్రీ టి. టి. కృష్ణమాచారిగారొక సవరణ ప్రతిపాదించిరి. ఈ విషయమై చర్చ నాలుగు గంటలసేపు జరిగెను. ఇదే చర్చ రేపు కూడా జరుగును.

ఫ్లాట్లపై చట్టి సవరణబిల్లు ప్రొడెక్టివు డ్యూటీస్ బిల్లులను అసెంబ్లీ ఆమోదించెను.

కార్మిక ఫెడరేషనుకు ప్రభుత్వ ధనసహాయం

శ్రీ యం. యన్. రాయిగారివ్వారా ఇండియన్ లేబర్ ఫెడరేషనుకు నెలకు రూ 13000 ప్రభుత్వంవారు ధన సహాయం చేస్తున్నారాయనిన్నీ అట్టి సహాయ్యం పెండుల కనిన్నీ శ్రీ లాల్చందు నవల్రాయి గారు అసెంబ్లీలో ప్రశ్నోత్తరముల సమయమున కార్మికసభ్యుని అడిగిరి.

పారిశ్రామిక కార్మికుల భృతి చెడిపోకుండ ప్రచారం చేయు నిమిత్తం ఇండియన్ లేబరు ఫెడరేషనుకు నెలకు రూ 13000 గ్రాంటు యివ్వబడుచున్నదనియు ఆ పైకం ఏకీతిని ఖర్చు యగుచున్నదో తెలుపుటకు లెక్కలు వ్రాసియుంచబడుచున్నవనియు అన్ని పట్టికు లెక్కలకలె చానికూడా వలయువారు పరిశీలించవచ్చుననియు, కార్మిక సభ్యుడు రా॥ అంబెడ్కరుగారు ప్రత్యుత్తరమొసగిరి.

శ్రీకాకుళంలో దుర్భిక్షం

శ్రీకాకుళం సబ్ డివిజనులో గల దుర్భిక్ష పరిస్థితిగూర్చి ప్రాంతీయ ఆహార కమిషనరు ప్రత్యేక రిపోర్టుపుగాను తాను వ్రాసియున్నట్లు వాణిజ్య సభ్యుడు శ్రీ కె. యన్. సుబ్బారాయుడుగారికి తెలిపిరి. అ. ప్రె.

ఫిన్లండు సమస్య

మాస్కోలో ఆశాకిరణాలు

మాస్కో, ఏప్రిల్ 4:

ఫిన్లండుతో రష్యా సంధి సందర్భమై ఆశాకిరణాలు కనపడుచున్నవని విషయజ్ఞులు అంటున్నారు.

బెర్లిన్‌లో జపాను రాయబారుల సమావేశం

మాడ్రిడ్, ఏప్రిల్ 4:

స్పెయిన్‌లోని జపాన్ రాయబారి బెర్లిన్ వెళ్లాడు. అక్కడ కేంద్ర యూరప్ దేశాలలోని జపాన్ రాయబారులందరు సమావేశమై యూరప్ పరిస్థితిపై సమాలోచనలు చేసుకుంటారు.

సరిహద్దు యుద్ధం

1 వ తేదీ తరువాయి

అరఖాన్ రంగంలో మన సేనలు బాగానే పనిచేస్తున్నయి. మాంగ్డా-బూథిడాంగ్ రోడ్డున ఏదో కొంత పురోగమించాం. కలడాన్ నదికి పశ్చిమముగా శత్రువులకు నష్టం కలిగింది. ఆలెలాన్ గ్యాను మనసేనలు ఆక్రమించినయి.

బర్మాలో యథాప్రకారంగా శత్రులక్ష్యాలపై మిత్ర విమానాలు దాడి జరిపినయి.

ఇంఫాల్ రంగం, ఏప్రిల్ 3.

జపానుసేనలు దిమాపూరు రైలు రోడ్డును చేరే వుద్దేశ్యంతో బయలుదేరి యుండవచ్చునని చెప్పటానికిఇప్పటికి మంచి ఆధారాలు కనపిస్తున్నయి అని అసోసియేటెడ్ ప్రెస్ విలేఖరి మంకేకర్ వ్రాస్తున్నాడు. చాలాభాగం శత్రుసేనలు ఇంఫాలుకు వుత్తరదిశకు ఈశాన్యం దిశకు చేరుకొని కొహిమా ముఖంగా తరలిపోతున్నయి. ఇవి దిమాపూరు కొహిమా వరకు విస్తరించి వున్నయి. కొహిమారుకు దిమాపూరుకు 46 మైళ్లే. రెండు మూడు రోజులుగ ఇంఫాలుకు దక్షిణంగానూ ఆగ్నేయంగాను శత్రు సంరంభం లేనే లేదనవచ్చు. శత్రుసేనలు నాగాశ్రేణులలో విజృంభించి ఉత్తరదిశకు మొగ్గుతూ మణిపూరురోడ్డుకు ముప్పు దెచ్చినయి. రెండుచోట్ల రోడ్డును కూడా చేరినయి.

మణిపూరును అదుపునదొక్కి శత్రుసేనలు కొన్ని ఉత్తరముఖం పట్టినయి. దిమాపూరురైలుస్టేషనును పట్టుకొని పైకిపోయే రహదారనఅడ్డుకొట్టాలనివాళ్ళసంకల్పంగ వుండి. కీడెంచి మేలెంచుచున్నారు అల్లాగే దిమాపూరుపై శత్రువు భారీఎత్తునే వస్తాడనుకోవడం వుత్తమం. అయితే ఇండియాలోకి వచ్చినకొద్దీ వాని సప్లయిమార్గాలు దూరమై వాడే సంకటపడతాడు.

వింగేటుసేనాని క్రిందటేడు శత్రురహదార్లను భేదించటానికి బర్మాలోకి ఎల్లాఅయితే బాగుచుకు పోయాడో, శత్రువ్యూహ రచనోద్దేశ్యంగూడా అల్లాగే కనిపిస్తుంది. అయితే వింగేటుకు సప్లయిలు ఆకాశంమించి దింపకలనివచ్చింది. శత్రువుకో—వాడు త్రొక్కుకుపోయే గ్రామాల భాగ్యమే వానిపాలిట కల్పతరువౌతోంది. టిడ్డింప్రాంతాల 3 వారాల క్రితం శత్రువు పన్నినవ్యూహం అంతా యిప్పుడు తారుమారైంది. టిడ్డింప్రాంతంలో మనసేనలను పట్టేసి సర్వనాశనం చెయ్యలేక పోయాడు. అదల్లావుంచగా మన రహదార్లు ఆ రహదారిన యథేచ్ఛగానే సాగుతున్నయి. రోడ్లకు వాడుపడేసిన అడ్డన్నీ ఒకటొకటిగ నిర్మూలించుకుంటూ వచ్చాం. ఈవ్యూహం పూర్తిగా విడిపోతేనేగాని శత్రువుకు కలిగిననష్టమెంతో చెప్పలేము.

సాంగ్కా సిరగూమిలోగల ఉఖ్రుల్ ప్రాంతంలోగూడా మన ఎదురెత్తులు శత్రువు త్వరితగమనాన్ని అరికట్టి వాని తలంపులను తలక్రిందులు చేసినయి. వర్షపవనాలు అదిగో ఇదిగో అంటూ దగ్గరకువచ్చాయి. కాబట్టి బెంగాలాందమునుంచి తాపగా పొంగరం తెచ్చుకొని ఆట ఆడటానికి వానికి ఇక వీలుండదు. అందువల్ల వింగేటుకుమల్లెనే మన రహదార్లను భేదించి వెనక్కు మరలటంతోనే వాని ఈప్సిత సిద్ధికి హద్దు ఏర్పడవచ్చు.

ఇంఫాల్‌నుగూర్చి ప్రగల్భాలు

ఉఖ్రుల్‌నుంచి పశ్చిమంగా పురోగమించిన శత్రుసేనలు, ఇంఫాల్ మైదానం నుంచి తరిమివేయబడిన శత్రుసేనలు మణిపూరురోడ్డుకు పూర్వాన నాగాశ్రేణుల మాటున తిష్ఠవేసినయి. ఈ శత్రుసేనలు ఇంకా పశ్చిమంగా తోసుకొని వచ్చి ఉత్తరదిశకు తిరిగి మణిపూరు రైలు మార్గ చివరికేంద్రాన్ని ఉత్తగట్టాలని ఉబలాటపడుతున్నారు. వర్షపవనాలు రాకపూర్వమే టామూ-పాలెల్-ఇంఫాల్ రోడ్లను పట్టుకుంటే తప్ప వానిపని ఇరకాటమే అవుతుంది. ఎంతపెద్ద సేనైనా సరే-అది జపానుసైనా-వానిలుపడిన వంటే నాగాశ్రేణులలో నిలువలేదు టామూ-పాలెల్ రోడ్డును ధనీరగ్రయత్నం చేసినా పట్టుకో లేకపోయారు. ఇంఫాల్‌ను గూర్చి చెప్పిన ప్రగల్భాలన్నీ వట్టివి నట్టే!

రోజు రోజుకూడా వీరగాథలు వెలువడుతూనే వున్నయి. ముఖ్యంగా అడవులకు నిప్పుబెట్టి శత్రువాడ్డే చెలగాటం ప్రాణసంకటంగా వుంది.

నిష్పక్షనాయకుల సభ

లఖ్నో, ఏప్రిల్ 4:

లఖ్నోలో ఏప్రిల్ 7, 8 తేదీలలో సమావేశము కానున్న నిష్పక్షనాయకుల సభ ఒకేఒక తీర్మానమును చర్చించి ఆమోదించునని తెలియుచున్నది. ఆ తీర్మానమును సర్ మహారాజ సింగారుగారు గాని సర్ జగదీశ్ ప్రసాదుగారు గాని ప్రతిపాదించెదరు. సుస్థిరగా నుండుటచేత జయకరుగారును, బెంగాలు వ్యవహారములలో మునిగియుండుటచేత డా॥ శ్యామప్రసాద ముఖర్జీగారును సభకు రారు. శ్రీ సి. రాజగోపాలాచారిగారు గూడా సభకు రారు. ఆరవతేదీ సాయంత్రము స్థాయిసంఘము వారు తీర్మానమును గ్రాహెదరు. 7 వ తేది ఉదయము సభ్యులు తీర్మానమును చర్చించి ఆమోదింతురు. 7 వ తేదీ సాయంత్రం 4 గంటలకు మహాసభ సమావేశమగును. సర్ సప్రూగారు అధ్యక్షోపన్యాసమొసంగెదరు. సభవారు తీర్మానమును చర్చించి ఆమోదింతురు.

అన్ని రాష్ట్రీయులవారును, అన్ని మతములవారును సభకు రానున్నారు. తాము వచ్చు తేదీలను కె. ఎమ్. మున్షీ, పండిత కుంజ్రూ, కుమారరాజా ముత్తయ్య చెట్టి, డా॥ సర్ గోకులచందు నారంగ్, మహమ్మద్ యూనస్, రాయ్ బహద్దూర్ మోహన్‌చందు ఖాన్‌గారలు తెలియజేసిరి.

క్రొత్తరాజాగారు 8 తేదీ సాయంత్రము ప్రతినిధులకు విందుచేసెదరు. అ. ప్రె

సమ్మెకట్టిన పనివారలకు హెచ్చరిక

లండను, ఏప్రిలు 4.

హిట్లర్ ఫెఫ్ఫెల్డుపై బాంబువర్షం కురిపించి, బ్రిటనులోని రహదారులలో గండికొడితే జరిగే అపాయంకంటె మహాప్రమాదకరమైన పరిస్థితిని యాక్సిస్ గనిపనివారలు తెచ్చిపెట్టిరని నేడు లేబర్ మంత్రి బెవిన్ కార్మికుల సమ్మెను నిందించెను.

"ఆలోచనలేని పనిచేసి, శిక్షణకు భంగకరంగా వర్తించినట్లయితే, శత్రువు చేయగలిగిన దానికన్న ఎక్కువ అపాయం దేశానికి మీ వల్లనే కలుగును" అని బెవిన్ కార్మికులను హెచ్చరించెను.

కొలది రోజులలో పరిశ్రమకు సంబంధించిన విషయములపై గొప్ప నిర్ణయములు జరుగ గలవని లేబరు మంత్రి సూచించెను.

పెసిఫికులో మరి 14 జపానునావల ముంపు

అమెరికను జలాంతర్గాములు సాధించిన కార్యము

వాషింగ్టను, ఏప్రిలు 4:

అమెరికను జలాంతర్గాములు పెసిఫికులో మరి 14 జపాను నావలను ముంచినవని నావికాశాఖ కార్యదర్శి కలనలు నాక్సుగారు నేడు ప్రకటించిరి. వాటిలో రెండు మధ్యరకం టాంకరు 12 సామగ్రి నావలు వుండెను. యుద్ధారంభంనుండి మునిగినగాని పాడైనగాని నష్టమైన జపాను నావల మొత్తం 667. నిశ్చయముగా మునిగిన శత్రునావల మొత్తం 517.

జపానువిమానాలు రెండు అమెరికను క్రూయిజర్లు ముంచినట్లును రెండు యుద్ధనావలను, యితర చిన్ననావలను చెడగొట్టినట్లును జపాను వారు తెలిపినవార్త నిజం కాదనిరి.

ఈ చర్యలు సాధించుటయందు అమెరికనులు 8 పోరాటవిమానాలు 11 బాంబర్లు 8 టార్పిడో బాంబర్లను గోల్పోయిరి. పెరల్ హార్బరు కాలంనుండి అమెరికావారు 1316 జపాను విమానాలను ధ్వంసమొనర్చిరి. ఈకాలంలో నష్టమైన అమెరికను విమానాల సంఖ్య 921. రాయిటరు

ఫ్రెంచి సేనలకు డీగాల్ అధిపతి

విమోచన సంఘ నిర్ణయం

అల్జీర్సు, ఏప్రిల్ 1:

జాతీయ విమోచన సంఘకార్యనియమాలు ప్రకారం ఫ్రెంచి సైన్యానికంతటికీ జనరల్ డీగాల్ అధిపతియైనాడు

విన్గేట్ దళములలో అధికసంఖ్య బ్రిటిష్‌వారిదే అని యుద్ధమంత్రి ప్రకటన

లండన్, ఏప్రిలు 4:

కీర్తిశేషుడైన జనరల్ విన్గేట్ దళములలోని సైనికులు అధిక సంఖ్యాకులు బ్రిటిషువారని యుద్ధమంత్రి నేడు కామన్సుసభలో ప్రకటించెను విన్గేట్ దళములలో బ్రిటిషు సైనికు లెందరు అమెరికను సైనికు లెందరుండె అని ఒక సభ్యుడడిగిన ప్రశ్నకు సమాధానంగా యుద్ధమంత్రి పై ప్రకటనచేసెను.

గాంధీజీకి, వర్కింగ్ కమిటీ సభ్యులకూ ప్రభుత్వనోటీసు

మహాత్ముని జవాబుతెలుప వీల్లేదనిహోం మెంబర్

భారతశాసనసభలో ప్రశ్నోత్తరాలు

న్యూఢిల్లీ, ఏప్రిలు 5:

కేంద్రప్రభుత్వ ఉత్తర్వుల ననుసరించిగాని, చీఫ్ కమిషనర్ల వుత్తర్వుల ననుసరించిగాని నిర్బంధమునందుంచబడిన 115 గురు డిటెన్యూలకు ఏకారణములకల్ల అరెస్టుచేయబడిరో తెలుపబడ్డారు. 1914 సం॥ మూడవ ఆర్డినెన్సు ప్రకారం ప్రభుత్వంవారి విధంగా తెలిపారని శ్రీ టి. టి. కృష్ణమాచారిగారి ప్రశ్నకు సమాధానం సర్ జాన్ థార్న్ గారు అసెంబ్లీలో ఇవాళ సమాధానం చెప్పారు. రాష్ట్రీయప్రభుత్వాల ఉత్తర్వుల ననుసరించి నిర్బంధమునందుంచబడిన వారి విషయం తమకు తెలియదంటూ పై 115 గురిలో 62 గురు చార్జిషీటుకు సమాధానాలు పంపారనీ అ. భా. కాంగ్రెసుసంఘ సభ్యులను గురించి ప్రత్యేకం తాము విచారించలేదనీ చెప్పారు.

గాంధీజీ, కాంగ్రెసు కార్యసంఘ సభ్యులు

ప్ర:—మహాత్మా గాంధీగారికి, కాంగ్రెసు కార్యసంఘ సభ్యులకు అల్లాంటి నోటీసులు జారీచేశారా?

స:—అవును.

అందు చాలా భాగం ప్రభుత్వంవారు యోచిస్తున్నారనీ పైన లెపిన ఈ సెక్యూరిటీ ఖైదీలలో ఇంతవరకూ ఎవరినీ విడుదల చేయలేదని గూడా ప్రభుత్వం తరఫు సమాధానం చెప్పారు.

కృష్ణమాచారి:—మహాత్ముడిచ్చిన సమాధానమేమి?

సర్ జాన్:—ఈ వివరాలను చెప్పలేందుకు విచారిస్తున్నాను.

సర్దార్ మంగళసింగు:—మహాత్ముడై ఆరోపణ లేమి గావించిరో ఆ నోటీసు వివరములు దెలిపెదరా?

సర్ జాన్:—వీలులేదు.

అసఫాలీ సతి కారువ్యవహారం

కె. ఎస్. గప్తా:—అ. భా. స్త్రీ సమితివారు కారును అసఫాలీ సతిదని జప్తుచేసిన మాటనిజమేనా?

స:—అసఫాలీ సతి పేరిట రిజిస్టరుచేసిన కారు ఒకటి జప్తుచేయబడింది. ఆమెకని పించలేదు. అ. భా. మహిళా సంఘంనా రెవరూ ఆక్షేపణచెప్పలేదు. వారేమైనా ఆక్షేపణ తెలుపదలచుకుంటే ఢిల్లీ అడిషనల్ మేజస్ట్రేటుకు పంపుకోవచ్చు. అసఫాలీ భార్య పేరిట వున్న ఇల్లు గూడా ఒకటి జప్తుచేయబడిందిగాని అమ్ముబడలేదు. కారు మాత్రం వేలం వేయబడింది.

కాంగ్రెసు విజయం

బెంగాలు అసెంబ్లీ ఉపఎన్నిక

కలకత్తా, ఏప్రిలు 4:

బెంగాలు అసెంబ్లీలో సభ్యులను కోల్పోరతిరాయిగారు (కాంగ్రెసు) మరణించినందున వారి స్థానమునకు జరిగిన ఉపఎన్నికలో మన్మథనాథదాసుగారు (కాంగ్రెసు) పోటీలేకుండా ఎన్నుకొనబడిరి. ఈ విజయంగూర్చి బెంగాలు కాంగ్రెసు సంఘాధ్యక్షురాలగు లావణ్యప్రభాదత్తాగారు యిట్లు ప్రకటించిరి:—

"గాంధిగారు కాంగ్రెసు నాయకులు అరెస్టయిన పిదప ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థిని నిలుపుటకిదే మొదలు. మిఖునవారు తన జాతీయభావమును పూర్తిగ వెల్లడించి యీ అభ్యర్థిని పోటీలేకుండా ఎన్నుకొని మహాత్ముని నాయకత్వమే ప్రజలు కోరుచున్నారని ప్రపంచానికి వెల్లడించెను."

యు. ప్రె.

ఖైదీల కుటుంబములకు సహాయము

సంపూర్ణానందుగారి విజ్ఞప్తి

కాశి, ఏప్రిలు 4.

గత మాసము అలహాబాదులో జరిగియుండిన సం॥ రా॥ కాంగ్రెసు నాయకుల సభ సమావేశకర్తయు, మాజీ సం॥ రా॥ మంత్రియగు సంపూర్ణానందుగారొక ప్రకటన గావించుచు విచారణలోనున్న ఖైదీలను నడుపుటకును నిర్బంధములోనున్న ఖైదీల కుటుంబములకు సహాయము చేయుటకును అందరును పక్షపాతములు లేక ద్రవ్యమంపవలెనని తాము 15 రోజులక్రిందట విజ్ఞప్తి యందించిరి కాని ప్రజలు ఆ విజ్ఞప్తిని గుర్తించి ద్రవ్యము పంపగలరని యాశించి కోరుచున్నారు. బాధ్యత జాతీయవారములో యిందుకు సమర్పించుటకు వీలగును. ముఖ్యముగా విద్యార్థులు యిందుకు తోడ్పడవలసి యున్నారని కోరుచున్నాము. అ. ప్రె

రైల్వే ఆదాయం తగ్గుదల

అసెంబ్లీలో అడ్జర్నమెంటు ప్రతిపాదన

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3:

కరాచి, బొంబాయిలనుండి అమెరికా పైలటులను యుద్ధసామగ్రిని రైలుబండ్లలో రవాణాచేసినందుకు మిలిటరీ అధికారులనుండి రైల్వేలు పుచ్చుకోకపోయినకారణమున రైల్వే ఆదాయం దాదాపు ఒకకోటి రూపాయిలు లోటుపడిన విషయమై చర్చించుటకు ఒక అడ్జర్నమెంటు ప్రతిపాదనకు అనుమతి యివ్వాలని సర్ ఫిరోజ్‌ఖాన్ నూన్ గారు నేడు అసెంబ్లీలో కోరిరి.

ఈ విషయమై ప్రశ్నలకు యింతకు పూర్వమే ప్రత్యుత్తరములు యివ్వబడెననియు, మిలిటరివారు యివ్వవలసిన బాకీ 101 లక్షల మొత్తంలో 82½ లక్షల బాకీ లెక్కలు సరిపుచ్చబడినదనియు, మిగతా మొత్తమును సరిపుచ్చే విషయమై తాను ఆర్థిక కమిషనరతో ఆలోచిస్తున్నట్లు ట్రాన్స్‌పోర్టు సభ్యుడు చెప్పెను.

మిలిటరివారు యివ్వవలసిన బాకీల మొత్తమును లెక్కలలో సరిపుచ్చకపోయిన తప్పును బయటపెట్టిన ఉద్యోగిని ప్రభుత్వమువారు బర్తరఫు చేసినది నిజమేనా? అని సర్. జియాఉద్దీన్ గారు అడిగిరి. లేదని ప్రభుత్వసభ్యుడు చెప్పెను. ఆతనిని వేరే పోస్టికి మార్చడం జరిగెనా అనే ప్రశ్నకు బదులు చెప్పుతూ అలా మార్చడం జరిగియుండవచ్చుననియు, అయితే ఆశ్చర్య యీ సంఘటనకు సంబంధించినది మాత్రం కాదనియు ట్రాన్స్‌పోర్టు సభ్యుడు చెప్పెను. తిరువాతి అడ్జర్నమెంటు ప్రతిపాదన క్రమంగా లేదని స్పీకరు ప్రకటించెను.

అ. ప్రె.

శ్రీ హరి యోగికి నాల్గేండ్ల శిక్ష

హైకోర్టు తీర్పు

చెన్నపురి, ఏప్రిల్ 5:

శ్రీ హరియోగిస్వామికి రెండేండ్లనుంచి నాలుగేండ్లవరకు శిక్షను హెచ్చిస్తూనూ జరిమానా రూ. 1,000 ఖాయపరుస్తూనూ న్యా॥ కుప్పుస్వామయ్యరుగారు నిన్న తీర్పు నిచ్చారు. హైకోర్టు సమస్తాంధ్ర లక్ష్మీనారాయణ కుటుంబాన్ని మోసపుచ్చి నగలూ, నాణాలూ హరించినాడని శిష్యురాండ్రు శ్రీ సుబ్బజ్జి ముద్దాయికి రెండేండ్లశిక్షను యిచ్చి జరిమానాలు ఖాయపరిచి ముద్దాయికి రెండేండ్ల శిక్ష అనవసరమని తీర్పు నిచ్చారు.

చెన్నపురికి భారత సర్వసేనానిరాక

మదరాసు, ఏప్రిలు 5:—

భారతి సర్వసేనాని సర్ క్లాడ్ ఆచిన్లెక్‌గారు నిన్న సాయంత్రం విమానంలో చెన్నపురికి వచ్చిరి.

మదరాసు రేషనింగు సలహాసంఘం

మద్రాసు, ఏప్రిలు 4:

మదరాసు రేషనింగు సలహాసంఘం కలక్టరుగారి అధ్యక్షతను శనివారంనాడు సమావేశమయినపుడు, కట్టెల రేషను పూర్తిగ యిప్పించి, పొలిజనమున్నచోట నిగుసులు గూడ అమ్మేటట్లు ఏర్పాటు చేయాలనియు, ప్రభుత్వ కిడ్డంగులలో బియ్యం తీసికెళ్లే ఉద్యోగులను నియమించాలనియు, 15 రోజుల కొకసారి బియ్యం కొనుక్కుండికి అవకాశాలు యివ్వాలనియు ప్రభుత్వంవారిని కోరుమని తీర్మానించిరి.

చాన్సెలర్ నిర్దోషి

లండన్, ఏప్రిల్ 4.

నోర్ అనే శ్వేతజాతి వాడు చాన్సెలర్ న్యూయార్కులో బస్టల్లో పేకుటని దుస్సాహసానికి పాల్పడినప్పటికి పట్టుకు పోకూడదనే ఆరోపణలు యథార్థం క

ఐ.సి.ఎస్. ఉద్యోగి కేసు

రాజమహేంద్రవరము, ఏప్రిల్ 1:

శ్రీ టి. యస్. స్వామినాథన్ ఐ సి యస్. శ్రీ కె అచ్యుత రామయ్యగార్ల మీద తేబడిన క్రిమినలు కేసులో స్పెషలు మేజస్ట్రేటు రావుబహద్దరు టి యస్. రాజమయ్యగారు నేడు ప్రాసిక్యూషన్ పక్షమున ఒక సాక్షిని విచారించిరి.

విచారణ ప్రారంభమైన కొద్దికాలము లోనే రివిన్యూబోర్డు మెంబరు స్టూఅర్టుదొర గారు రికార్డుచేసిన స్టేటుమెంటులను, వారి రిపోర్టును సమర్పించేయవలసినదిగా కోర్టువారిని కోరుచు స్వామినాథన్ గారి వకీలు రావు బహద్దరు అవసరాల రామారావు గారొక పిటిషనును దాఖలుచేసిరి. పిటిషనిమిత్తము కోర్టువారు సమనులు పంపిరి. స్టూ అర్టు గారి రిపోర్టు జిల్లాపోలీసుసూపరింటెండెంటు శ్రీ అండరు వుడ్డుగారి దగ్గర నున్నదని చెన్నపురి దొరతనము వారి ప్రధానకార్యదర్శి కోర్టువారికి తెలియజేసిరి. ఈసంగతిని యింతకు పూర్వమే కోర్టు వారు యిరుపక్షములవారికి కోర్టుహాలులో తెల్పిరి. ఎవిడెన్స్ ఆక్టు 162 సెక్షనుక్రింద మొదట రిపోర్టును కోర్టులో దాఖలుచేయవలెననియు, తిరువాతనే ప్రివిలేజివిషయము నుగురించి మాట్లాడవలెననియు రావుబహద్దరు రామారావుగారు నడివిరి.

స్టూ అర్టు రిపోర్టును కోర్టులో దాఖలు చేయవిషయమై, ప్రివిలేజినిగురించి పబ్లికుప్రాసిక్యూటరు శ్రీ రిబ్బాప్రగడ సుబ్బారావుగారు నేడు సుమారు 2 గం. వాదించిరి స్టూ అర్టుగారి రిపోర్టు రహస్యపు రిపోర్టు అనియు, ఎవిడెన్స్ ఆక్టు 123, 124 సెక్షనులక్రింద తాము దొరతనమువారి పక్షమున ప్రివిలేజి కోరుచున్నామనియు, ప్రివిలేజి కోరుచున్నాము కనుక దాఖలుచేయ అవసరములేదనియు, యీరిపోర్టు విషయమై సమనులు పంపుటకు పూర్వము ప్రివిలేజి గురించి తీర్పు యివ్వవలెననియు పబ్లికుప్రాసిక్యూటరుగారు కోర్టువారిని కోరిరి. ముద్దాయిపక్షమువారి రిపోర్టును ఎందుకు సమను చేయుచున్నారో స్పష్టముగా తెలుపవలెననియు, శ్రీ స్టూఅర్టుగారిని సాక్షిగా పిలుచుచున్నది, లేనిదిస్పష్టముగా తెలుపవలెననియు, యీరెండు విషయములనుగురించి ముద్దాయిపక్షమువారి అభిప్రాయమును తెలిపినగాని సమనులను పంపుటకు వీలులేదనియు పబ్లికుప్రాసిక్యూటరుగారు నుడివిరి.

శ్రీ అవసరాల రామారావుగారు జవాబు నిచ్చుచు తా మెవ్వరిని సాక్షులుగా పిలిచెదమో యిప్పుడుచెప్ప అవసరము లేదనియు కోర్టువారిదివరకే సమనులను పంపిరనియు, ప్రివిలేజిని కోరుటకు డిపార్టుమెంటు పెద్దకే అధికారమున్నదనియు, అట్టి ప్రివిలేజి డిపార్టుమెంటుపెద్ద కోరలేదని స్పష్టమగుచున్నదనియు తెల్పిరి స్టూ అర్టు రిపోర్టు పోలీసువారిదగ్గర నున్నదనియు, దానిని దాఖలు చేయకుండుటకు పోలీసువారు ప్రయత్నించుచున్నారనియు శ్రీ రామారావుగారు తెల్పిరి.

అంతట ధర్మాచలం పోలీసు డిప్యూటి సూపరింటెండెంటు శ్రీ రామారావు పంతులుగారు శ్రీ రావు బహద్దరు రామారావుగారి కిమద్దతునకు అసమ్మతిని తెల్పిరి. రావు బహద్దరు రామారావుగారు పబ్లికు సమన్లులు పత్రికలలో పడుననియు, ముద్దాయిపక్షమువారు ప్రజాభిప్రాయమును తమవైపు త్రిప్పుకొనుటకు ప్రయత్నించుచున్నారనియు డిప్యూటి సూపరింటెండెంటుగారు నుడివిరి.

కోర్టువారు సమనుచేసిన డాక్యుమెంటును దాఖలు చేయకుండుట కోర్టువారికి నిరసించుట యగుననియు, అట్టివని పోలీసువారెవ్వరును చేయరనియు పబ్లికుప్రాసిక్యూటరుగారు నుడివిరి.

ఇరుపక్షములవారి వాదము వినినపిమ్మట కోర్టువారు దొరలసమువారికి వ్రాసి కనుగొనమని పబ్లికుప్రాసిక్యూటరుగారిని ఆజ్ఞాపించి (1) స్టూ అర్టురిపోర్టు (2) జిల్లా సూపరింటెండెంటు అండర్ వుడ్డుగారి రిపోర్టు (3) రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటుకోర్టు జరిమానాంబిష్టగతనిఖీచేసి జిల్లా మేజస్ట్రేటుగారు పంపిన రిపోర్టు రహస్యపు రిపోర్టులు అవునో కాదో దొరతనమువారు దాఖలు చేయుటకు అంగీకరింతురో లేదో వ్రాసి తెలుసుకొనమని పబ్లికు ప్రాసిక్యూటరుగారిని కోర్టువారు ఆజ్ఞాపించిరి.

18 వ ప్రాసిక్యూషన్ సాక్షిగా బల్లారి జిల్లా ఎడిషనల్ జిల్లా మేజస్ట్రేటు శ్రీ కె వీరభద్రయ్యగారిని విచారించిరి తాము 11-11-42 మొదలు 16-2-1943 వరకు రాజమండ్రిలో సబ్ డివిజనలు మేజస్ట్రేటుగా పనిచేసితిమనియు, రెండవ ముద్దాయి తమ చెంచిక్కార్కు అనియు, తమ ఆఫీసుకు సంబంధించిన ద్రవ్యాపహరణమును గురించి పోలీసువారికి రెండు రిపోర్టులు పంపితిమనియు సాక్షి చెప్పెను 9-1-43 వ తేదీన పోలీసువారికి పంపిన రిపోర్టులో 1942 సి. సి. 66 కు సంబంధించిన 500 రూపాయలను గురించియు, 1941 సి సి 164 కు సంబంధించిన 75 రూపాయలను గురించియు, 1941 సి సి. 168కి సంబంధించిన 80 రూపాయలను గురించియు వ్రాసితిమని సాక్షి చెప్పెను. ఈ మూడుకేసులకు సంబంధించిన ఫయిల్సు, రిపోర్టు పంపునప్పటికి, కనిపించుట లేదనియు, యీ అస్తులకు సంబంధించిన అస్తులను అస్తుల రిజిస్టరులో నాయలేదనియు, యీ మూడు కేసులకు సంబంధించిన సొమ్మును శ్రీ అచ్యుతరామయ్యగారు తీసికొనిరనియు రెండవముద్దాయి రాజమండ్రిమునుసబు బడికి అయి వెళ్లిపోవునప్పుడు యీమూడు కేసులు రాజమండ్రి ఎడిషనలు ఫస్టుక్లాసు మేజస్ట్రేటుగారిదగ్గరకు పంపినట్టు రిజిస్టరులో వ్రాసెననియు, యీ మూడుకేసుల రికార్డులు అచ్యుతరామయ్యగారు అపహరించినట్టు విదిత మగుచున్నదని పోలీసువారికి పంపిన రిపోర్టులో శ్రీ వీరభద్రయ్యగారు వ్రాసిరి

రెండవరిపోర్టును 21-1-43 తేదీని పంపితిమనియు, ప్యాకీకంపెనీకి యివ్వవలసిన 168-9-0 లకు సంబంధించినదనియు సాక్షి చెప్పెను. 16 10 41 తేదీని తణుకు చేయబడిన కంటింజెంటు బిల్లులో రెండు అయిటముల మధ్య యీ అయిటము చేర్చబడెనని సాక్షి చెప్పెను. కంటింజంటు రిజిస్టరులో ఆ పేజీలో నున్న తక్కిన అయిటములన్నియు సబుకలక్టరుగారి ఆమోదమును బడసెననియు, యీ విషయమును గురించి సబుకలక్టరుగారి అంగీకారము లేదనియు, అందుచేత తరువాత మధ్య చొప్పించినట్లు స్పష్టమనియు సాక్షి చెప్పెను.

పోలీసువారికి రిపోర్టును పంపినతరువాత తా మేమియు యీకేసులవిషయమై దర్యాప్తుచేయలేదని సాక్షి చెప్పెను. రెండవ ముద్దాయి అచ్యుతరామయ్యగారొక్కరినే అనుమానించితిరా, యింకెవరినైనను అనుమానించితిరా యని ప్రశ్నింప తమవద్దనున్న రికార్డులనుబట్టి యింకెవరిని అనుమానించలేదని సాక్షి చెప్పెను.

5-12-42 తేదీని రెండు కేసులను 31-12-42 తేదీకి వాయిదా వేసితిమనియు, అట్టికేసు డాకెట్టుమీద వ్రాసితిమనియు, అనారోగ్యముగా నుండుటచే 31-12-42 తేదీని కేసులను విచారించలేదనియు సాక్షి చెప్పెను. అంతట క్రిమినలు కోర్టు డయరీని సాక్షికి చూపించి డయరీని చూచినతరువాత 5-12-42 తేదీని 31-12-42 తేదీకి తాము వాయిదావేసిన కేసులలో ఒకటి రాజమండ్రి ఎడిషనల్ ఫస్టుక్లాసుమేజస్ట్రేటుకు ట్రాన్సఫర్ చేసినట్లు డయరీలో వ్రాయబడెననియు, దానిమీద తమ ఇనిషియల్సు వుండెననియు సాక్షి చెప్పెను ఈ కేసు ట్రాన్సఫరునుగురించి తమకు తెలియదనియు, డయరీని రెండవ ముద్దాయి వ్రాసెననియు సాక్షి చెప్పెను

శ్రీ వీరభద్రయ్యగారి చీఫ్ పూర్తియైన తరువాత సేటికి విచారణ ముగిసెను.

స్వ. వి.

కవిబ్రహ్మ తిక్కన్న జయంతి

శ్రీ శివశంకర శాస్త్రిగారి ఉపన్యాసము

గుంటూరు, ఏప్రిల్ 2:

హిందూకాలేజీ హైస్కూలు ఉపాధ్యాయుల సంఘపు యాజమాన్యమున మార్చి 31 సాయంకాలము శ్రీ తిక్కన జయంత్యుత్సవములు అత్యంత వైభవముగా జరిగెను. శ్రీ తల్లావజ్ఝల శివశంకరశాస్త్రిగారు అధ్యక్షతవహించి కార్యక్రమము నడిపించారు.

శ్రీ వల్లభ జోస్యుల కృష్ణమూర్తిగారు, శ్రీ అబ్బూరి రామకృష్ణరావుగారు "కవిబ్రహ్మ" గూర్చి రచించిన పద్యములను చదివారు. శ్రీ రాజనాల రామసుబ్బయ్యశాస్త్రిగారు "ఉద్యోగపర్వములోని" పద్యాలను చదివారు.

శ్రీ శేషాద్రిశాస్త్రిగారిచే తయారుచేయబడిన తిక్కన్న విగ్రహమును పుష్పమాలాలంకృతముగా చేశారు.

శ్రీ పోలూరి వెంకటసుబ్బయ్య సిద్ధాంతిగారు తిక్కన జీవితమును గూర్చి మాట్లాడారు.

శ్రీ శివశంకరశాస్త్రిగారు యిలా చెప్పారు. "భారతము యావద్భారతదేశానికి ఉత్కృష్టమైన గ్రంథము. భారతాన్ని ఆంధ్రీకరించిన కవిత్రయం ఆంధ్రులకెనలేని మహోపకారం చేసింది. కవిత్రయమువారి చరిత్రవ నీయులు. తిక్కన సోమయాజి గుంటూరువా డవటంచేత గుంటూరు పౌరులు గర్వించవలసిన విషయం.

ఆయన రచించిన భారతభాగంలో చిత్రించిన పాత్రలు ఆంధ్రవ్యక్తిత్వాన్ని ప్రకటిస్తున్నాయి. ద్రౌపది ఆంధ్రస్త్రీ దరి సంచరించింది కృష్ణుడు, అర్జునుడు, భీముడు, అందరును ఆంధ్రులు మాదిరే సంచరిస్తారు. ఇది తిక్కన భారతభాగంలో విశేషం రచనావిధానంలో శిల్పనైపుణ్యం ఎక్కువగా ప్రకటించారు. పాత్రభేదాలు ఎక్కువగా కనిపిస్తూన్నాయి. పండితులనికులు పూనుకొని దీర్ఘప్రతిని తయారు చెయ్యవలసిన బాధ్యత ఇంకా ఆలాగే వుంది. కార్యదీక్షుడూని ఉపరి కొనసాగించాలి.

తిక్కన ప్రయోగాలకి కూడా సరైన నిఘంటువును తయారుచేయుటకు పండితులు పూనుకొనుట ముదావహము"

(స్వ వి)

బిట్రగుంట

స్థానిక ఇండియను రైల్వేస్కూలు పిల్లలు చెందిన రెడ్ క్రాసు గ్రూపువారు 300 మంది బీదలకు శ్రీరామనవమినాడు అన్నదానము చేసిరి.

మద్రాసురాష్ట్ర చేనేత పారిశ్రామికుల సంఘ కార్యవర్గ సమావేశము

(స్వకీయవిలేఖరి)

బందరు, మార్చి 30:—

మద్రాసురాష్ట్ర చేనేత పారిశ్రామికుల సంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశము నిన్నటిరోజున పెదనగ్రామములో శ్రీ ఇనుమర్తి వీరభద్రరావుగారి అధ్యక్షతను జరిగెను. ఈ సభకు గుంటూరు, విశాఖపట్టణం, తూర్పు పశ్చిమ గోదావరి వగైరా జిల్లాలనుండి ప్రతినిధులు హాజరైరి. సభవారు ఈ దిగువ తీర్మానములను ఏకగ్రీవముగా ఆమోదించిరి.

చేనేత పరిశ్రమ బోర్డు

(1) కేంద్ర ప్రభుత్వమువారు "స్పెషల్ ఫైన్ డింగు" కమిటీవారి సిఫారసు ననుసరించి అఖిలభారతచేనేతపరిశ్రమబోర్డునిర్మాణము సమయమై తమ చిత్తు సూచనలను రాష్ట్ర ప్రభుత్వములకు పంపి వారి అభిప్రాయములను గైకొనుచున్నటుల తెలియవచ్చినది. చేనేతపారిశ్రామికుల పురోభివృద్ధికి పాటుపడుచున్న యీ సంఘమువారిని ఈ విషయములో ముందుగా ఆలోచించుటకు కేంద్రప్రభుత్వమువారు నిర్లక్ష్యము చేయుటయే గాక యీ బోర్డు నిర్మాణముచిషయమై తమ చిత్తుసూచనలను పంపవలసినదని ప్రభుత్వమువారిని ఈ సంఘమువారు కోరినను పంపక వారింకను ఈ విషయమై ఆలోచించుచున్నారని యిచ్చిన కుంటిసమాధానమునకు ఈ సంఘమువారు తమ అసమ్మతిని ప్రకటించుచున్నారు. ఇప్పటికే వారి చిత్తసూచనలతోబాటు రాష్ట్రప్రభుత్వములు అభిప్రాయములకూడా సిద్ధముగా యుండియుండును గాన ఈ సంఘమువారి అభిప్రాయముకొరకు వాటిని ఈ సంఘమునకు పంపవలసిన దని కేంద్రప్రభుత్వమును ఈ సభవారు కోరుచున్నారు.

(2) అఖిలభారత చేనేత పరిశ్రమబోర్డునకు సంబంధించిన చిత్తు సూచనలను అభిప్రాయముకొరకు కేంద్రప్రభుత్వమువారు రాష్ట్రప్రభుత్వములకు పంపినట్లు తెలియుచున్నది రాష్ట్రప్రభుత్వమువారు ఆ చిత్తు సూచనల విషయము రాష్ట్రములోని చేనేతపారిశ్రామికుల పురోభివృద్ధికి పాటుపడుచున్న ఈ సంఘమువారి అభిప్రాయము కనుగొనకపోవుట కడు శోచనీయము. చేనేతపారిశ్రామికబోర్డుకు సంబంధించిన చిత్తు సూచనలను రాష్ట్రీయప్రభుత్వమువారి అభిప్రాయముతో ఈ సంఘమువారి అభిప్రాయమునిమిత్తము పంపవలసినదని రాష్ట్రీయప్రభుత్వమువారిని ఈ సభవారు కోరుచున్నారు

(3) కెమికల్సుకు, రంగులకు సీలింగుచేటు గుర్తుయించబడని కారణమున రంగునూర్ల సరలు చాలా విపరీతముగా పెరిగిపోయి వాటితో తయారుకాబడే గుడ్డల గిట్టుబాటు పెరిగి ప్రజాసామాన్యమునకు అందుబాటులో లేకుండా వున్నవి. కావున ప్రభుత్వమువారు చేనేత పారిశ్రామికులకు అవసరమైన రంగులను, రసాయనవస్తువులను నిరీతపుధరలకు రాష్ట్రీయసహకారసంఘమువారా సరఫరా చేయించవలెనని ప్రభుత్వమువారిని ఈ సభవారు కోరుచున్నారు

(4) తెలుపునూర్ల ఎక్సుమిల్లు రేట్లుమీద నర్తకులకు ప్రత్యేకింపబడిన లాభము 20% నుండి 15% కు తగ్గింపబడిన కారణమున, మితిలాభాలకు అలవాటుపడిన తెలుపు నూలువ్యాపారము బ్లాకుమార్కెట్టులోనికి వెళ్లుచున్నది. కావున చేనేత వారిశ్రేయస్సులకు నూలును న్యాయమైన ధరలకు అందుబాటుచేయించుటకుగాను సహకారసంఘములద్వారా అమ్మకము చేయవలసినదిగా ప్రభుత్వమువారిని ఈ సభవారు కోరుచున్నారు.

(5) 1943 సంవత్సరపు మద్రాసు జిల్లాలవర్తకుల కంట్రోలు ఆర్డరువలన పరోక్షముగా చేనేతపారిశ్రామికులకు అనేక చిక్కులు సంభవించుచున్నగాన సదరు కంట్రోలు ఆర్డరు నుండి చేనేత వస్త్రవ్యాపారులను మినహాయించవలసినదని మద్రాసు ప్రభుత్వమువారిని ఈ సభవారు కోరుచున్నారు.

(6) అఖిలభారత చేనేతపరిశ్రమ బోర్డు, రంగులు, రసాయన వస్తువులు, తెలుపునూర్ల సరఫరాగురించిన, క్లాత్ డీలర్సు కంట్రోలు ఆర్డరువలన చేనేత పారిశ్రామికులకు సంభవించనున్న యిబ్బందులను గురించి మద్రాసు ప్రభుత్వమువారికి నివేదించుటకుగాను, రాయబారము వెళ్లుటకును సభవారు శ్రీయుతులు (ఎ) దావర్ల రమాకాంతరావు (బి) ప్రగడ కోటయ్య (సి) ఇనుమర్తి వీరభద్రరావు (డి) కాసిన బసవరాజు (ఇ) ఛిట్టి కుమారస్వామిగార్లతో కూడిన కమిటీని ఏర్పాటుచేసిరి.

గుంటూరుజిల్లా చేనేతపారిశ్రామికుల 4 వ మహాజనసభ

గుంటూరుజిల్లా చేనేత పారిశ్రామికుల వార్షిక మహాసభ తెనాలిలో 10-4-44 న జరుగనుంది. మదరాసు రాష్ట్రీయ దుప్పట్లు కవిమానసరుగారైన శ్రీ యస్. వెంకటేశ్వరన్ ఎ. సి ఎస్. గారు సభను ప్రారంభించుటకు అంగీకరించిరి. గుంటూరుజిల్లా చేనేత పారిశ్రామికుల సంఘాధ్యక్షులైన శ్రీ ఆకురాతి రంగనాయకులుగారు సభకు అధ్యక్షత వహించెదరు.

రాష్ట్రవార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

బెజవాడ

గవర్నమెంటు ఎలక్ట్రిసిటీ గ్రిడు ఇంజనీరు రావుసాహెబు, బులుసు రామసోమయాజులుగారి చిలకకు వచ్చిన సంతర్భమున వారి గౌరవార్థం మండూరు వెంకటరెడ్డిగారు అల్పాహారం విందొసగిరి.

ఏలూరు

కృ॥ గో॥ జిల్లా కార్మిక సలహాసంఘం గత 28 న సమావేశమై జిల్లాలో మరొక 10 ప్రాథమికపాఠశాలలందు విద్యార్థులకు మధ్యాహ్నం ఉచితభోజన వసతుల నేర్పాటుచేయుటకు తీర్మానించిరి.

నిడుదవోలు

మోదర్ల హనుమంతరావుగారి సతీమణి శ్రీమతి మాణిక్యాంబగారు మార్చి 30 రాత్రి నిడదవోలులో మరణించిరనీ, వారు చాలా కాలముగ ఉబ్బసముచే బాధపడుచుండిరనీ, మా నిడదవోలు విలేఖరి వ్రాయుచున్నాడు.

నూజివీడు

శ్రీరాజా రంగయ్యప్పారావు ఉన్నత పాఠశాల విద్యార్థుల సారస్వత సంఘ వసంతోత్సవమూ, వుయ్యూరు కుమారరాజా వారి జన్మదినోత్సవమునూ మార్చి 30, 31 తేదీలందు జరిగినవి.

కాకినాడ

స్థానిక పురపాలకసంఘంవారు, ఎంతో పనిచేయుటకు సమావేశమైరి. కోరంలేనందున అధ్యక్షతవహించిన రివన్యూడివిజనల్ ఆఫీసరుగారు సమావేశాన్ని వాయిదా వేశారు. 9 మంది మాత్రమే హాజరైనారు 29 (మార్చి) జరిగిన ఈ సమావేశానికి.

రేపల్లె

పాఠశాలల ఇన్‌స్పెక్టరు పి. సుబ్బన్న పంతులుగారు ఇక్కడి ఈ 2 వ తేదీన రెడ్ క్రాసుసంఘమును స్థాపించిరి. ప్రతి పాఠశాలయందును ఇట్టి సంఘముల నేర్పాటు చేయవలసిందని ఉపాధ్యాయులను హెచ్చరించిరి.

గుంటూరు

నవ్యసాహిత్యపరిషత్తు పుస్తక భాండాగారమును కెలకొల్పు సందర్భంలో ఈ 1 వ తేదీన ప్రార్థనసమాజంలో శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారి యధ్యక్షతను సభ జరిగింది. శ్రీ శివశంకరశాస్త్రిగారు "ఆంధ్రభారతావతరణము"గురించి ఉపన్యసించారు.

జేతపూడి

రేపల్లెతాలూకా జేతపూడిలో ఈ 5 వ తేదీన రాడికల్ డిమోక్రాటిక్ పార్టీయాజమాన్యమున యం. చంద్రసాలిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. పార్టీ కార్యదర్శి బి. వి. రత్నంగారు, యం. యస్ రాయ్ గారి వుద్దేశ్యముల వివరించి, అందరూ వారి మార్గాన్నే అనుసరించాలని చెప్పారు

నిడమర్రు

గ్రామ యువజనసంఘం యాజమాన్యమున గత 26 వ తేదీని అంతర్జాతీయయువజన దినోత్సవం జరుపబడింది. నిడమర్రి సత్యనారాయణగారు యువజనసంఘమును గురించీ, పరకాల పట్టాభిరామారావుగారు అంతర్జాతీయయువజనదినోత్సవం గురించీ ప్రసంగించారు.

మదరాసు రేడియో

8-4-1944 శనివారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30, మ॥ 2-10 యస్. పార్థసారథి నాయుడు (సాక్సాఫోను) మ॥ 1-40, 3-0 రికార్డులు. 2-30 కె. అనంతాచారి. సా॥ 5-30 యస్ యస్. రంగనాయకి, యస్ యస్. చక్రపాణి. రా॥ 7-0 కే. అనంతాచారి. 7-45 లఘుపు ప్రసంగం కార్యక్రమం 10-0 యస్ యస్. రంగనాయకి, యస్ యస్ చక్రపాణి

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; తెలుగులో వార్తలు. సా॥ 6-10 వసంతగానం గీతం 7-0 బ్రహ్మవార పరిశీలన (తెలుగు ప్రసంగం) 7-10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

9-4-1944 ఆదివారం

(వి. యు. యం. 211 మీ) ఉ॥ 8-30 మ॥ 1-0 యస్. సి. గోపాలి. మ॥ 9-0 హిందీ టాకీ. మ॥ 1-40; 3-0 రికార్డులు. 2-10 యస్. వి. కృష్ణం. 2-30 వీణ అరి. దాసుగోష్టి సా॥ 4-30 పిల్లలకై తెలుగులో ప్రసారం 5-30 మదరాసు వాలంటీర్లు అయ్యారు (విచేలు) 7-0 కాలిదాసు (చిన్నపనాటకం) 7-15 యస్. వి. కృష్ణన్. 7-45 శ్రోతలపరిచయం. 8-0 కే గోపాలస్వామిపెట్టి. 8-15 మదరాసు వాలంటీర్లు అయ్యారు (విచేలు) రా॥ 9-15 యూరోపియను సంగీతం

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5; సా॥ 7-25 తెలుగులో వార్తలు. 7-35 వద్దువరసము 9-30 సుబ్రహ్మణ్యపిళ్లై నాగస్వరం రికార్డులు. 10-0 కే గోపాలస్వామిపెట్టి.

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 5:—

పేరుపెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగులు) క్రొత్తరకం మెషినెపన్సు దిబో ఆపీసువెం 71-8-0: 74-0-0 పేరుపెనగమూటె (ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది) 1 కి పెద్దరకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ పేల్సుటాప్సులో నడా 169-0-0 170-0-0 పెంకాయనూనె 38 పౌనుగల డబ్బా 1 కి 18-6-9: కొబ్బరికాయలు (పిలోసు రకం)1100 కి 130-0-0. 150-0-0: పెంట్రో రకం కొరడాచేరి 95-0-0. 105-0-0: అవుదపను (మిల్ దిలెవరి) ఎక్సుపెల్లరు పవర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుగలది 1 వ రకం 210-0-0

చక్కెర: కాన్పూరు 48-3-3. 49-8-3.

బంగారు, వెండి: నవరసు 1-కి (బోరుదర) రు. 51-0-0: నవరసు 1 కి (విల్లిరదర) 51-1-0: పెట్టా బంగారు తులం 72-12-0. గోళ్లు మూసాతు॥ 1 కి 72-4-0: పీసువెండి తులము 100 కి (కెడి) 135-0-0: తులంవెండి 1 కి 1-6-0.

స్వదేశీ మిల్లునూలు: మదురమిల్లునూలు 20" నెం. (10 పౌ॥ల కట్ట) బూడిదెరంగు 14-10-0: 40 నెం. (5 పౌ॥ కట్ట) బూడిదెరంగు స్టాకులేదు 60 నెం. II(5 పౌనులు) బూడిదెరంగు స్టాకులేదు 80 నెం (5 పౌనులు) 29-14-0

(కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు ధరలు 20½ కంబోడియా (10 పౌ॥ కట్ట) 14-2-0: 40 నెం కామదేను(10పౌ॥) 22-0-0: 60 నెం పయపీడు (5 పౌను) స్టాకులేదు 60 నెం యస్. కొత్తారి (11 వ రకం పౌ॥ 5 కట్ట) స్టాకులేదు 60 నెం. అళగప్ప కొచ్చిన్ (5 పౌను) 20-14-0 80 నెం పయపీడు (5 పౌనులు) స్టాకులేదు 80 నెం అరరకాలు (5 పౌనులకట్ట) 29 0-0. 100 నెం పయపీడు స్టాకులేదు. దిబో అరరకాలు స్టాకులేదు.

బొంబాయి ధరలు

బొంబాయి, ఏప్రిల్ 5:—

జరిగిన ప్రతి	నిన్నసాయంత్రం	నేటిమధ్యాహ్నం
మే	436-12	440-8
జూలై	446-0	450-8
సెప్టెంబరు	450-12	455 0
నెంది హాజరు	133-4	133-6
..పెటిల్మెంటుబటువాడ	130-8	130-14
బంగారు హాజరు	71-11-0	71-12
..పెటిల్మెంటుబటువాడ	71-12	71 14
నవరసు	49-14	50-0

న్యూయార్కు ప్రత్తి మార్కెటు

న్యూయార్కు, ఏప్రిల్ 4:—

న్యూయార్కు ప్రత్తి: మే 20.87/20.87: జూలై 20-56/20 56: అక్టోబరు 20-08/20 08 డిసెంబరు 19.93/19.93 జనవరి 19 87/19.87 మార్చి 19-78/19-78 మిడ్లింగ్ హాజరు Unreceived మనెం (గలవర) 20 87 (కనిష్టరకం) 20-79

మేనెల వాయిదా ధరలు

నేత ప్రారంభం నెం		20.83
నిన్న	..	20 84
నేత ముగింపు నెం		20 87
నిన్న	..	20 83

ఆంధ్ర ఛేంబర్ ఆఫ్ కామర్సు

ఆంధ్ర ఛేంబర్ ఆఫ్ కామర్సు బిల్డింగ్ ఫండ్ కమిటీకి నేను సంధానకర్త (కన్వీనరు) నగుటచేత, సదరు బిల్డింగు నిర్మాణమునకు వారు చేయు వర్తకమును నిరాటంకముగా నెరపేర్చుటలచి, ఛేంబరు యొక్క శ్రేయస్సుకొరకు, మద్రాసు పోర్టుట్రస్టీలు ఆంధ్ర ఛేంబర్ ఆఫ్ కామర్సు తరపున యెన్నికపు నేనుపోటీగా నిలచు ఉద్దేశ్యమును మానుకొంటినని మనవిచేయుచున్నాను.

నా అభ్యర్థిత్వమునకు నాకు తోడ్పడిన మిత్రులందరికిని, వారు హృదయపూర్వకముగా సహాయమొనర్చు దాగ్గాన మొసంగిన వోటరు మహాశయులకును యీ అవకాశమును పురస్కరించుకొని నా కృతజ్ఞత తెలియపరచుచున్నాను

మద్రాసు, 31-3-44. } పి. వి. రామారావు గుప్త.

లివర్‌జన్

లివరు వ్యాధులన్నిటికి

లివర్జన్ తయారుచేయు విధానము ఏళ్లతరబడి ఓపికతో పరిశోధన, జాగ్రత్తగా రోగులపైన ప్రయోగించుట జరిగిన పిమ్మట లోపరహితముగా చేయబడినది. తరతరాలుగా లివరుకు బలమునిచ్చుటకు శ్రేష్ఠమయినవిగా నిర్ణయించబడిన దేశీయ ఓషధులను, బి. పి. లో లివరుకు ఉత్తేజము నిచ్చునట్టివియు పిత్తరసమును బయలు వెడలించునట్టివియు అయిన మంగులను శాస్త్రీయముగ చేర్చుటవలన అన్ని విధములయిన లివరు జబ్బులను పోగొట్టు ఈ అపోషధ ఔషధము తయారయినది. లివర్జన్ మలబద్ధకమును పోగొట్టును; జీర్ణశక్తిని బాగా వృద్ధిచేయును; లివరుయొక్క ఒత్తిడిని తగ్గించును.

స్టాండర్డ్

ఫార్మ్యసూటికల్ వర్క్సు లిమిటెడ్, కలకత్తా.

SPK. 24 TG.

స్టాండర్డు ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్, డిపో,
114, సైనియప్పనాయక్ వీధి, పి. టి. మద్రాసు.

These light fighter craft...



These little ships with the big sting are the newest thing in India's Navy Capable of a speed of over forty miles an hour, they carry two torpedoes and formidable protective armament. They can catch anything on the seven seas and they are doing it to-day keeping our sea lanes clear and safe for our shipping. Many more of these little ships are ready to put to sea and they need crews. Men keen on a thrilling, outdoor life and who have experience of running and maintaining petrol or diesel engined vehicles or boats should apply now Free Accommodation, Rations, and Uniform are given to all Motor Engineers War Risk Money is paid at all times ashore or afloat (except in special circumstances) See panel for rates of pay ... Men who are skilled mechanics have an excellent chance of being promoted to a higher grade with pay up to Rs. 300/- per month.

Pay The pay of a Motor Engineer IV Class is Rs 150/- Pay of a Motor Engineer III Class is Rs 200/- These figures include War Risk Money As terms of service are liable to change, candidates are advised to check details given in this announcement with the nearest Recruiting Office

760

R·I·N

India's Navy

Applications marked "Motor Engineers" should be sent to the nearest Recruiting Office or to:-

THE COMMANDING OFFICER, R.I.N. DEPOT (DRAFTING OFFICE), BOMBAY.

నేషనల్ వార్ ఫ్రంటు నాయకునికి దెబ్బలు

రేపల్లె, ఏప్రిలు 3.

స్థానిక నేషనలు వారు ఫ్రంటు ఆర్గనైజరు యు. వి. రత్నంగారిని ఎవరో కొందరు విద్యార్థులు కొట్టినందీ, అంతట వారు స్పృహ తప్పి పడిపోగా వారి చేతులోని రు 15-6-4 ను దొంగిలించినందీ తెలియు మన్న సంగతి తెల్సిందే కదా. వారు పోలీసు వారికి రిపోర్టు ఇచ్చి కొందరిపై మేజిస్ట్రేటు కోర్టులో చార్జీ దాఖలు చేసిరి.

పృథ్వీసింగ్ గారు

ఆంధ్రదేశ సంచారం

ఏలూరు, మార్చి 31: కమ్యూనిస్టు నాయకులు పృథ్వీసింగ్ గారు నేడిచటనున్నవచ్చిరి. యువజనసంఘ కార్యాలయ ఆవరణలో జరిగిన బహిరంగసభలో తాను సైనికుడ్ని అనీ, మాట్లాడడం తన పనికాదనీ, కాంగ్రెసు నాయకులు జెయిళ్ళలో ఉండటంవల్ల తాను మాట్లాడవలసివచ్చిందనీ అన్నారు.

జపానువారు భారతదేశదాస్యాముక్తికే దండయాత్ర సాగిస్తున్నామనే ప్రచారాన్ని ఖండిస్తూ దీర్ఘంగా ఉపన్యసించారు. చైనాలో జపానువారు చాలా ఘోరాలు చేసినారని చెప్పారు. తరువాత కమ్యూనిస్టుపార్టీ ప్రచారంగురించి మాట్లాడుతూ, కమ్యూనిస్టు లెందుకు ఈ యుద్ధాన్ని ప్రజాయుద్ధం అంటున్నారో వివరించారు. బెంగాల్ క్షామపరిస్థితులను తెల్పి కుమారు చెయ్యగూపాయల పరిశీలనను వసూలు చేసుకొన్నారు.

నిడదవోలు, ఏప్రిల్ 1: పృథ్వీసింగ్ గారి నేడుదయం ఇచ్చటికి వచ్చినారు. స్టేషన్ వద్ద చెరుకుపాడు నరసింహంగారు కమ్యూనిస్టునాయకునకు స్వాగతమిచ్చారు. నేడు తెనాలి సంఘటనలగురించి ప్రశ్నించగా, అక్కడ లారీచార్జీ జరిగినమాటలు అబద్ధం అన్నారు. (లాఠీచార్జి జరిగిందన్న వార్త ఈ పత్రిక ప్రకటించలేదు) ఆంధ్రదేశ సంచారం జయప్రదం కావాలంటే విలేఖరులు పత్రికలకు యథార్థమైన వార్తలను పంపాలని కోరారు. ఇక్కడ్నుంచి పాలకొల్లు, భీమవరం ప్రాంతాలకు వెళ్లినారు.

నర్సారావుపేట, మార్చి 30: — స్థానిక కమ్యూనిస్టు పార్టీవారి యాజమాన్యమున గడచిన సోమవారం జరిగిన బహిరంగసభలో పృథ్వీసింగ్ గారు జపానువారిని ఓడించుటకు ప్రజలందరూ పూనుకోవలెనని హెచ్చరించినారు.

శ్రీకాకుళం గాలివాన బాధితులకు సహాయం

శ్రీకాకుళం సైక్లోన్ రిలీఫుకమిటీవారి ద్వారా శ్రీకాకుళం తుపాను బాధితులగు వస్త్రములు నిమిత్తం బొంబాయి ఆంధ్ర రిలీఫుఫండ్‌నుండి బొంబాయి ఆంధ్రసంఘమువారు లోగడ యివ్వ నిర్ణయించిన మొత్తమును 7000/- నుండి నేడు 10000/-లకు హెచ్చించిరి. ఈ ద్రవ్యమునకు వచ్చు వస్త్రములను రైల్వేసౌకర్యములు ననుసరించి సాధ్యమైనంత త్వరలో అంపుట కేర్పాటు చేసిరి. శ్రీ మందనా రాజావారు శ్రీకాకుళం సైక్లోన్ రిలీఫుకమిటీలో సభ్యులుగా చేరిరి. పీరు తమ యెస్టేటులోని అడపులనుండి 100 బండ్లు వెదుళ్లను వుచితముగా యిచ్చిరి. భీమునిపట్నం మ్యునిసిపల్ సంఘమువారు 100/-లున్నూ, తూర్పుగోదావరి జిల్లాబోర్డువారు 116/-లును, చిత్తూరు జిల్లాబోర్డువారు 200/-లును, విశాఖపట్నం నాన్‌గజెటెడ్ ఆఫీసర్ల క్లబ్బువారు 58/-లున్నూ శ్రీకాకుళం తుపానుబాధా నివారణ సంఘానికి అంపిరి.

తుపాను కలిగి 5 మాసములు కాలేదు. తిరిగి తుపానువలె భయభ్రాంతుల చేయగాలివాన నిత్యము యీ ప్రాంతంలో గతవారం దినములుగా ప్రతి సాయంత్రము బాధితులకు మిక్కిలి భయోత్పాతము కలిగించుచున్నది. 100 కి 50 వరకైనా యిండ్లు కట్టుటలేదు.

శ్రీ దేవోద్ధారక పశు ప్రదర్శనము

ప్రారంభోత్సవము

తెనాలి, ఏప్రిల్ 3:

తెనాలిలో నేడు శ్రీ దేవోద్ధారక పశు ప్రదర్శనము ప్రారంభింపబడెను. వివిధ గ్రామములనుండి రైతులు తమ తమ పశువులను తీసికొనివచ్చిరి. ప్రదర్శనశాల షామియానా 10 యకరములు మాగాణి భూమిలో నిర్మింపబడెను. వ్యవసాయము పశు సంబంధించిన పరికరములు విత్తనములు పశువైద్యాలు వ్యవసాయదారులవారును, పశువుల వైద్యమునకు సంబంధించినవారిని డా॥ యేజెర్ల శ్రీరాములుగారును ప్రదర్శనశాలలో అమర్చిరి. స్వచ్ఛందసైనికులు వందలకొలది శ్రీ నలజాల సుబ్బారావుగారి నాయకత్వమున శాంతిని కాపాడుటకు ఏర్పాటు చేయబడిరి. ఇసుకలో ఒక ఎద్దు 9 బస్తాలయి సుకను లాగుటలో 4-వ రకంలో పందెము ప్రారంభింపబడెను.

స్థానిక స్వపరిపాలనా సూత్రాలకు విరుద్ధము

మ్యునిసిపాలిటీల ఆక్షేపకు ప్రభుత్వ సవరణమెడల అసమ్మతి

ఏలూరు, ఏప్రిల్ 1:

పురపాలక సంఘములు స్థలనాశేటు ప్రకారము ఆస్తిపన్ను విధింపవలెనని శాసనం చుటకు రాష్ట్రీయ ప్రభుత్వముల కధికారముండుట నిమిత్తము జిల్లా మునిసిపాలిటీ చట్టములో 81 వ సెక్షనును సవరణ చేయవలెనని ప్రభుత్వమువారు ప్రయత్నించు విషయమున తమతీవ్ర అసమ్మతి తెలుపుతూ ఏలూరు పురపాలక సంఘమువారు 28 న జరిగినసంఘ అవసర సమావేశమందు తీర్మానమొకదానిని గావించిరి. సభకు శ్రీ రావు సాహెబు దామరాజు వెంకట్రావుపంతులు (చైర్మన్)గా అధ్యక్షత వహించిరి.

వార్షికోత్సవాలు

బరంపురం: సాహిత్యమండలి వార్షికోత్సవములు మార్చి 25, 27 తేదీలలో పండిత పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రి, పండిత ఉన్నవ రామలింగంగార్ల అధ్యక్షతను జరిగినవి. కార్యదర్శి యస్. వి. రామమూర్తిగారు వార్షికనివేదికను సమర్పిస్తూ మండలితరఫున నడుపబడుచున్న వ్రాతిపత్రిక "వెలుగు" గురించి ముచ్చటించిరి. ఆదినారాయణశాస్త్రిగారు "పురాతన కాలమందు పర్వదినములు జరుపుటతో ఎ విధంగా కళాభివృద్ధి జరిగినది" అనే విషయం మీదనూ, "ఎలింగంగారు "కాళిదాసు కవిత్వమందలి విశేషములు" గురించియు ఉపన్యసించిరి.

అనంతపురం: స్థానిక మునిసిపల్ హైస్కూలు వార్షికోత్సవము, ఏప్రిల్ 2 వ తేదీన డి. పదాశివరెడ్డిగారి అధ్యక్షతన జరుపబడింది. పాఠశాలాభివృద్ధిని గోరుచూ, సత్యనారాయణగారు పాడిన పిదప, న్యాయము, వ్యాసరచన పోటీలలో నెగ్గిన వారికి బహుమతులు పంచబడెను. వి రామనాథన్ గారు పాఠశాలా నివేదికను సమర్పించుచు, విద్యార్థుల సంఖ్యను బట్టి, వసతులు చాల తక్కువగనున్నవని తెల్పుచూ వీటిని తొలగించుటకు ఉదారహృదయులగు పురప్రముఖులు పూనుకోవలెనని విజ్ఞప్తి చేసిరి.

పాత విద్యార్థులు సమర్పించిన వెనకట ప్రధానోపాధ్యాయులు ఆరుణాచల అయ్యరుగారి చాయాచిత్రపట ఆవిష్కరణోత్సవమును అధ్యక్షులు జరిపిరి.

హిందూపురం: స్థానిక సత్యసాధన మందిర వార్షికోత్సవము మార్చి 30 తే శ్రీ వెంకట్రమణస్వామి దేవాలయమున శ్రీ ఆర్ సుబ్బశాస్త్రిగారి అధ్యక్షతను జరిగింది. మృత్యుంజయశాస్త్రి, లైపాని సూర్యనారాయణయ్య, టి. గురునాథమూర్తి, నారాయణయ్య, పాను మయ్యగార్లు అనేక విషయముల గురించి మాట్లాడిరి.

మావ్ ఖండు ప్రాజక్టు

ఒరిస్సాప్రభుత్వమే కొనసాగించాలనుట

బరంపురం, ఏప్రిల్ 3:

నిన్న సాయంకాలం యిచ్చట మ్యునిసిపల్ టవుక్ హాలులో శ్రీ దీనబంధుదాసు, బి. ఏ., బి. ఎల్. గారి అధ్యక్షతక్రింద, గరుము (మానిఖండు) హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీమును గూర్చిన బహిరంగసభ జరిగినది. జయపురం సంస్థానంలో నున్న గరుమపల్లి పాతిమునుండి విద్యుచ్ఛక్తిని తీయూరుచేసే స్కీము విషయంలో యీ మధ్యను మదరాసు ప్రభుత్వానికి ఒరిస్సా ప్రభుత్వానికి జరుగుచున్న సంభాషణలమూలంగా కొన్ని వదంతులు బయలుదేరినవి. వీటిని బట్టి యీ స్కీము యావత్తుకు అయ్యే ఖర్చు మదరాసుప్రభుత్వమే భరించి పనిచేయుటకు, ఒరిస్సాప్రభుత్వానికి తయారయిన విద్యుచ్ఛక్తిలో 5 వ భాగం తక్కువ ఖరీదుకి సరఫరా చేయుటకు నిశ్చయింపబడినట్లు తెలుస్తుంది. ఈ విషయమై ఒరిస్సా శాసనసభలో గతవారం శ్రీమతి సరళాదేవి గారడిగిన ప్రశ్నకు జవాబుచెప్పుచూ ప్రధాన పల్లాకిమిడి మహారాజావారు, యింకా ఏ ఒప్పందమీ జరగలేదని చెప్పిరి.

నిన్నటి సభలో యీ ఒడంబడిక జరిగకముందు ప్రభుత్వం తామే యీస్కీము మదరాసు ప్రభుత్వం జోక్యం లేకుండా పని చేయుటకు ప్రయత్నమేలేదని, యీ ఒడంబడికవల్ల ఒరిస్సాకు చాలా నష్టమున్నదని, అందుచేత ఎత్తివేయాలని యీవిషయాన్ని గూర్చి నిర్ణయించినా, ముందు యీ సందర్భంలో యిప్పటికయిన రాయబారాలు ఫలితం ప్రజలకు ఒక ప్రకటనద్వారా తెలియజేయవలసిందని, ఒక తీర్మానం ప్యాస్ చేయబడింది.

మదరాసు రేషనింగు

సినికు అసోసియేషను సూచనలు

మదరాసు, ఏప్రిలు 5: —

మేయరు సినికు అసోసియేషనుసభ నిన్న సాయంకాలం డా॥ నియంతుల్లాగారి అధ్యక్షతను జరిగినపుడు మదరాసులోని బియ్యం కట్టెల రేషనింగు విధానములు చర్చింపబడెను. బియ్యం రూ పాయికి 8 పక్షు విక్రయించాలనియు, కర్రలు రేషను పూర్తిగ యివ్వవలెననియు తీర్మానించిరి.

మేయరు ముచ్చటించుచు మదరాసు చుట్టుపట్ల అంబూరు, వానియంబాడి, గుడియాత్తం మున్నగు ప్రాంతములందు విశేషంగా వంటచెరకున్నదనియు, రైలుపెట్టెలుగాని, లారీలుగాని అధికారులు యిస్తే అనేకమంది కట్టెలమ్ముటకు సిద్ధంగా నున్నారనియు చెప్పిరి. అంబూరు విశ్రాముపూరులందు రూపాయికి 8¾ పడివియ్యం విక్రయిస్తున్నారనియు, ప్రభుత్వంవారు బియ్యం పరతిగ్గించాలనియు చెప్పిరి.

పి. ఎస్. భాష్యంగారు ప్రభుత్వంవారు తంజావూరులో బియ్యం రూ 16 చొ॥న కొని యిచట రూ 22 చొ॥న విక్రయించుచున్నారు, లాభం తీస్తున్నారు. అది న్యాయంకాదనిరి. కట్టెల విక్రయానికి ప్రభుత్వంవారు లెండరుల నాహ్వానించాలని డా॥ బి. వి. నారాయణస్వామినాయుడుగారనిరి. మరి పలువురు మాట్లాడిన పిమ్మట టి. జి- లక్ష్మణస్వామిమొదల్యారు ప్రతిపాదింపగ పైన చెప్పిన తీర్మానాలు అంగీకరించబడెను.

గోదావరి పుష్కరపు ఏర్పాట్లకు సహాయము

ఏలూరు, మార్చి 29: ప. గోదావరిజిల్లా పుష్కరం కమిటీవారు నేటి మధ్యాహ్నం జిల్లాబోర్డు ఆఫీసునందు శ్రీ గ్రంథి వెంకటరెడ్డి నాయుడుగారి అధ్యక్షతను సమావేశమై, రానున్న గోదావరి పుష్కరం సందర్భమున, స్కౌటుఏర్పాట్లు గావించు నిమిత్తం, జిల్లా హిందూస్థాన్ స్కౌట్ అసోసియేషను వారికి రు 710/- గ్రాంటు మంజూరు చేయుచూ, స్కౌట్ అసోసియేషనువారిని కనీసం 800 స్కౌట్లనైనా సమకూర్చి, జిల్లాలో పేర్వేరు యాత్రాస్థలములందు, సేవచేయు ఏర్పాట్లు చేయింపవలెనని కోరిరి.

సమావేశాలు

నెల్లూరుజిల్లా రైతుసంఘ కార్యవర్గసమావేశం యీనెల 7 తే సంఘ కార్యాలయంలో జరుగుతుందని కార్యదర్శి వ్రాయుచున్నాడు.

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘమొక్క పాలకవర్గ సమావేశము 9-4-44 వ తేదీ ఆదివారం రాత్రి 8 గంటలకు గుంటూరులోని టౌన్ హాలు క్లబ్బు భవనములో జరుగును.

రాజకీయ నిర్బంధితులు

రేపల్లె: లోగడ, కరపత్రములు పంచెనను నేరంక్రింద శిక్షింపబడిన కొండూరి నూరి శాస్త్రిగారు, శిక్షాకాలం పూర్తియగుటం జేసి తిరిగి ఇచటకు వచ్చిరి.

ముద్రవేసిన సరుకు

సూటికి 10 రూపాయలు వసూలు చేయకూడదు

రాష్ట్రీయ టెక్స్‌టైలు కమిటీవారుగారి ఉత్తరువు

నీలాల, ఏప్రిలు 2:

ఈవూరి టెక్స్‌టైలు కంట్రోలు ఆఫీసరు వారికి మద్రాసు రాష్ట్రీయ టెక్స్‌టైల కమిటీవారుగారు యీ క్రింది ఆర్డరును పంపినట్లు యీరోజు తెలిసినది.

సీజ్ చేయబడిన అనగా 31-12-43 న నిల్వయున్న సరుకుమీద ధరల ముద్రవేసిన సరుకును కొనుక్కోవర్తకులు చిల్లరవర్తకులకు యెక్కువ మిల్లు రేట్లమీద సూటికి 10 రూ కలిపి అమ్మరాదనియు యెక్కువ మిల్లురేట్లకే అమ్మవలెననీ ఉత్తరువు చేయబడెను.

లైసెన్సులేక వ్యాపారం చేసినందుకు శిక్ష

శ్రీకాకుళం, మార్చి 31. — పెక్కలి తాలూకా, ధాన్యం వర్తకులు జామి రామమూర్తి, జామి లక్ష్మీనారాయణగార్లు లైసెన్సు లేకుండా ధాన్యం వ్యాపారంచేసినారని నేరంక్రింద శ్రీకాకుళం అడిషనల్ స్పెషల్ మేజిస్ట్రేటు డి. బసవరాజుగారు విచారించి మొదటిముద్దాయికి 6 మాసములు కారాగార శిక్ష 210 రూపాయిలు జరిమానా, రెండవ ముద్దాయికి 2 మాసములు సాధారణ శిక్ష, 200 రూపాయిలు జరిమానా విధించిరి.

"రహస్యంగా వ్యాపారం జరిగితిగా, జరుపుటవలన బ్లాక్‌మార్కెటుకు పదార్థముల ప్రవాహమువలె వెళ్లుటకు త్రోవ యేర్పడును అందుచేత ఈ కేసులో కఠినమైన శిక్ష ఇవ్వవలెను అత్యావసరమని నేను తలంచుచున్నాను. సాధారణంగా వ్యాపారస్థులు జరిమానా విధించితే లెక్కచేయరు ఆ జరిమానాను తిరిగి కొనుక్కునేవారిమీదనే వేసి ఆహారపదార్థములు అమ్ముదురు కనక ఇలాంటి రహస్యవ్యాపారము చేసినవారిని సన్మార్గములో పెట్టుటకు పైదు శిక్ష అవసరమని నాయుద్దేశ్యం" అని మేజిస్ట్రేటుగారు తీర్పులో చెప్పిరి.

రహస్యముగా బయటకు ఆహారపదార్థముల నెగుమతి శిక్షలు

ఏలూరు, మార్చి 30.—అనుమతిలేకుండ రహస్యముగా ఈ జిల్లానుండి కృష్ణాజిల్లాకు, గత ఆగస్టు 4 వ తేదీని 11 బస్తాల బియ్యము 2 బస్తాల ఉలవలు ఎగుమతిచేయ ప్రయత్నించిరని, మాజేటిపు తాలూకా గోపవరం గ్రామనాస్తవ్యులైన, పల్లగాని వీరయ్య, మరి 10 మందికి, ఏలూరు సబుడివిజనలు మేజిస్ట్రేటు, రా. సా. బు పాపరాజు పంతులుగారు, రు 450 జరిమానా విధించుచూ, మొన్న తీర్పు చెప్పిరి.

గత సెప్టెంబరు 9 వ తేదీని 2 బస్తాల రాగులు, అనుమతి లేకుండా పడవమీద కృష్ణాజిల్లాకు ఎగుమతిచేయ ప్రయత్నించెనని, నందివాడ కొపురస్తుడు నాగులపల్లి బసవయ్యపు, పై మేజిస్ట్రేటుగారు రు 50/- లు జుల్మానా విధించిరి.

విషాదమరణం

హిందూపురము, ఏప్రిలు 3

ఈ పురమునకు సుమారు 9 మైళ్లదూరమున గల లేపాక్షిగ్రామపు ఒక బావిలో మొన్నటిరోజున రెండు స్త్రీ పురుషుల శవములు జంటగా బంధించుకొన్నట్టివి దొరకినవి. ఈ దంపతులు ఈ ప్రదేశముల వారు కారనియు, వీరు కొలదిరోజులక్రితం ఈ పురమునకు వచ్చియుండి లేపాక్షిదేవాలయాన్ని సందర్శించను లేపాక్షికి పోయినట్లును, వీరు వేపాన్నిబట్టి చాలా నాగరకత కల్గినవారనియు, వీరు నడివయస్సు అనగా 18-24 సంవత్సరాలవయసు దంపతులనియు ఈ పురములో అనుకొంటున్నారు.

స్థానిక పోలీసుశాఖవారు ఈ శవములను పోస్టుమార్టంచేయడానికి ఈ పురములోని ఆసుపత్రికి తెప్పియున్నారు.

ఈ దంపతులకు ఈ ప్రదేశాల్లో సంబంధీకులు ఎవరును లేనందువల్లను, వీరి ఆత్మహత్యకు కారణము తెలియకపోవడముచేతను, స్థానిక పోలీసువారు ఈ విషయాలను కనుగొనను అన్నివిధాల ప్రశ్నాలు జరుపుతున్నారు.

మండుల ధరలు సవరించవలెను

ఏలూరు, మార్చి 28: నిన్న మధ్యాహ్నము ప. గో. జిల్లా కలెక్టరు రా॥ సా॥ ఆర్. సి. రథోగారి అధ్యక్షతను జరిగిన జిల్లా మండుల ధరల కంట్రోలు కమిటీ సమావేశములో, ప్రస్తుతము ప్రభుత్వమువారు మండులకు నిర్ణయించినధరల జాబితాలో, అనేక మండులధరలు, ప్రస్తుత మవి మార్కెటులో దొరకుధరలకంటె, హెచ్చుధరలు నిర్ణయింప బడినవనియూ, అందువలన, సదరు ధరల జాబితాలో, సవరణలు చేయవలసియుండు ననియూ, శిఫార్సుచేయబడెను.

శ్రీ కోటంరాజు రామారావుగారు

అలహాబాదు న్యాయవాది విందు

అలహాబాదు, ఏప్రిల్ 1.

నేషనల్ హెరాల్డు పత్రిక సంపాదకులగు శ్రీకోటంరాజు రామారావుగారు నిన్న యిచ్చటికి వచ్చిరి. నేటిమధ్యాహ్నము అలహాబాదు హైకోర్టు అడ్వొకేటగు పండిత పన్‌హెయాలాల్ మిశ్రాగారు వారికి విందు ఏర్పాటుచేసిరి. విందుకు అమృతబజారుపత్రిక సంపాదకులగు శ్రీతుషార్‌కాంతిఘోషు, రాయ్ అమరనాథ్ అగర్వాల్, రాయ్ రామచరణ అగర్వాల్, గోపాల్ మెహరత్రా, పండితమాలవీయాల్ మున్నగువారు వచ్చియుండిరి.

అ. ప్రె.

హిందూ వివాహాల ధర్మశాస్త్రం

బిల్లు సమష్టి ఉపసంఘ విచారణకు పంపబడెను

న్యూఢిల్లీ, ఏప్రిలు 4:

హిందూ వివాహాల ధర్మశాస్త్రం క్రోడీకరించాలని సిఫార్సుచేస్తూ అసెంబ్లీ ఆమోదించిన బిలును 18 మంది సభ్యులు గల ఉభయ శాసనసభల సెలెక్టుకమిటీవిచారణకు పంపుతూ స్టేటుకౌన్సిల్లో ఒక ప్రతిపాదన యీదినం ఆమోదింపబడెను. ఆ జాయింటు కమిటీలో యీక్రిందివారు సభ్యులుగా నుండుటకు సభవారు అంగీకరించిరి. పండిత కుంజ్రూ, శ్రీయుతులు కాలికర్ పి. యన్. సత్రూ, సుశీల్ కుమార్ రాయి చౌదరీ, శ్రీ. యస్. మోతీలాలు, సర్దార్ సోభాసింగు, సర్ గోపాలస్వామి అయ్యంగారు, సర్ జోగ్నాథ్‌ఘోషాల్, యస్. బాల్ గాంగ్లు. స్టేటు కౌన్సిలుసభ రేపటివరకు వాయిదా వేయబడెను.

అ. ప్రె.

కాంగ్రెస్ విధానమునకు సంపూర్ణ తోడ్పాటు

అహమ్మదాబాదు మునిసిపాలిటీ అధ్యక్షుని ప్రకటన

అహమ్మదాబాదు, ఏప్రిల్ 3:

18 మాసములు రద్దయియుండిన మీదట క్రొత్తగా నెన్నుకొనబడిన అహమ్మదాబాదు మునిసిపాలిటీ ప్రథమ సమావేశము నేడజరిగెను. ఏడవమారు మునిసిపల్ సంఘాధ్యక్షుడుగా నెన్నుకొనబడిన కాంగ్రెసు అభ్యర్థి మణిలాల్ చతుర్భాయ్‌గారు సభలో నుపన్యసించుచు యిట్లు చెప్పిరి:—

"కాంగ్రెసువారి విధానమునకు సంపూర్ణముగా తోడ్పడుటకుగాను అహమ్మదాబాదు నగర కాంగ్రెసుపార్టీవారు ఈ ఎన్నికలలో పాల్గొనిరి. ఐనను, రాష్ట్రీయులలో నధిక భాగము ప్రజాప్రతినిధులచే పరిపాలింపబడవలయుదురు, దేశనాయకులు చెరసాలలలో నున్నప్పుడును, మునిసిపలు పార్టీవారు దైనందిన మునిసిపలు వ్యవహారములను నిర్వహించు విషయ మాలోచింపజాలరు.

ప్రస్తుత సమయమున ఆత్మగౌరవముగల ఏ మునిసిపాలిటీయు దైనందిన మునిసిపల్ వ్యవహారములను నిర్వర్తించు విషయ మాలోచింపజాలదు. ప్రభుత్వమువారి సవాలును అంగీకరించుటకు కాంగ్రెసువారు మునిసిపాలిటీ ఎన్నికలలో పాల్గొనిరి. తమవిరోధకవర్గముల కొసంగిన వాగ్దానానుసారము వ్యవహరించు స్వాతంత్ర్యము సభ్యులకు కలదు."

క్రొత్త మునిసిపల్ సంఘములో ప్రజానియోజిత మహమ్మదీయేతర స్థానములన్నియు, అనగా 52 స్థానములు కాంగ్రెసువారిచే వశపరుచుకొనబడెను. (యు. ప్రె.)

కీ॥ శే॥ రామదాసు పంతులుగారి స్థానే స్టేటుకౌన్సిలుకు

కాంగ్రెసుఅభ్యర్థిని నిలుప సంకల్పం

చెన్నపురి, ఏప్రిల్ 4:

కీ॥ శే॥ వేమవరపు రామదాసుపంతులు గారిస్థానే స్టేటుకౌన్సిలులో ఏర్పడిన ఖాళీలో కాంగ్రెసు అభ్యర్థిని నిలబెట్టే విషయం ఆలోచించటానికి రెండురోజులక్రితం పామి నంకటాచలం పట్టిగారి ఇంట్లో కాంగ్రెసు శాసనసభ్యుల నాయకులసభ జరిగింది. శ్రీ బులుసు సాంబమూర్తి, శ్రీ ముత్తురంగముదల్యారు, శ్రీ సుబ్బరాయన్, అవినాశలింగంచెట్టి మున్నగువారలు హాజరయ్యారు. కొన్ని గంటలసేపు చర్చచేసి కాంగ్రెసు అభ్యర్థిని నిలుప నిర్ణయించారని రూఢిగ తెలస్తోంది.

అఖిలభారత ప్రాచ్య విజ్ఞానసభ

అఖిలభారత ప్రాచ్యవిజ్ఞాన మహాసభ రాబోవు సమావేశం 1944 డిశంబరు మాసంలో జయపూరునందు జరుగును.

అ. ప్రె.

ఇదివరకు మండుగా ఆవశ్యకమైనవి

బ్రిటానియా బిస్కతులు

అనుభవహోమియోపతివైద్యచింతామణి

ఇందు రోగనిదానము, వస్తుగుణదీపిక, చికిత్సావిధానము, ఇంజెక్షన్ వైద్యవిధానము, అనుభవ చికిత్సలు లేటలెంగులలో వ్రాయబడినవి. ఈ గ్రంథము దగ్గరయిన్న ప్రతివారును వైద్యము చేసుకొనవచ్చును. నిరపాయకరమగు బోమధనములు, స్వల్పఖరీదు. రు 0-1-8 మందుతో 100 నుండి రోగులకు బోమధనియ్యవచ్చును. ఇత్యాది బహుమతివైద్యశాస్త్రవారి పాఠ్యగ్రంథము. దీని వెల రు. 4/- కొండిప్రతులుమాత్ర మేగలవు.
N. B. కాగితముధర పెరుగుటచే యుద్ధానంతరమువరకు తిరిగి ముద్రించబడవు.
మోహనోపతి మెడికల్ హాల్, కింతాడకోటపాడుపోస్టు, విశాఖపట్నంజిల్లా.

కూడికకు, దారుఢ్యానికి

ఎక్కువ కూరలను పండించి తినండి

సరియైన భోజనం అలవరచుకోండి

చాలామంది కూరలను బహుస్వల్పంగా తింటారు. సరియైన భోజనం తెలియక ఆరోగ్యం చెడగొట్టుకుంటారు. మీ శరీరానికి, ముఖ్యంగా ఎదిగే పిల్లలకు, కూరలు చాలమంచివి. ప్రతివారు రోజు వొకటికి వీశెలో పదియవవంతు కూరలను తినాలని డాక్టర్లనలహా. కాని, మీకు కూరలు లభించేదెక్కడ? పట్టణాలలో ఖరీదులు మండిపోతున్నవి. కూరల ఖరీదులు ఇంతకుముందుకంటె యిప్పుడు రెండు రెట్లనుంచి నాలుగు రెట్లువరకు పెరిగినవి. కాని కూరలు తినడం మానవద్దు. మీకు కావలసిన కూరల నన్నింటినీ మీ (పెరడు) దొడ్డిలోనే పండించుకోగలరు.

* చిన్నప్యాకెట్‌లో పట్టునన్ని క్యారట్ విత్తనాలు నాటితే మూడు నాలుగు వీశెల దుంపలు పండునని.
* 1 పౌన్సులబరువైన ఉల్లివిత్తనాలు నాటితే 4 మణుగుల ఉల్లిపాయలు పండునని.
* 30 అడుగుల పొడవు, 15 అడుగుల వెడల్పుగల చిన్నదొడ్డిలో (పెరటిలో) మీ కుటుంబానికంతకూ సరిపడు కూరలు పండునని. మీకు తెలుసునా?

వెంటనే పని ప్రారంభించండి. తోటమాలి వద్దనుంచి గాని, విత్తనాల వర్తకుని వద్దనుంచి గాని మీకు విత్తనాలు లభ్యంకాకపోతే, వివరములకై ఈ చిరునామాలకు వ్రాయండి:—

ది ప్రావిన్షియల్ ఆర్గనైజర్, నేషనల్ వార్ ఫ్రంట్, విజిటర్స్ హౌస్, పాంటూరోడ్, మెడ్రాస్. లేక ది ప్రావిన్షియల్ ఆర్గనైజర్ నేషనల్ వార్ ఫ్రంట్, మెడ్రాసా (హెడ్).

తరఫున

ది డిపార్ట్‌మెంటు ఆఫ్ అగ్రికల్చర్, మెడ్రాస్.

ఎక్కువగా కూరలను పండించి తినుటవలన ఆహార పదార్థాలలో వృద్ధి పుష్టి, శరీరానికి బలం యిచ్చే దేశీయ పదార్థాలు లోటు లేకుండా సహాయపడుచున్నవి. విదేశాలనుంచి విశేషంగా సహాయం రాదనని ఇండియా ఆశించేయెడల, తనకు తాను సహాయం చేయుకోవాలి.

ఇండియా అంటే మీరే

రాయల్ ఇండియన్ నేవీ

ఈసర్వీసులో దిగువ తెలిపిన ఉద్యోగములు ఖాళీగానున్నవి:

		ప్రారంభజీతం.	విద్యార్హత.	వయస్సు.
కమ్యూనికేషన్ బ్రాంచి(సిగ్నల్స్)		రు. 60	6-వ ఫారం	17½ నుంచి 24 సం॥
రైటరు	...	రు. 60	,,	17½ నుంచి 26 సం॥
సీమెన్	...	రు. 40	4-వ ఫారం	17½ నుంచి 24 సం॥
స్టోకర్లు	...	రు. 40	,,	,,

అలవెన్సులు:—భోజనము, దుస్తులు, ఉనికి వగైరాలు ఉచితము.

పూర్వానుభవం అక్కర లేదు.

యితర వివరాలకు వ్రాసుకొనుడు:

అసిస్టెంటు రెక్రూటింగు ఆఫీసరు,

చెంగుళూరు, కోయంబత్తూరు, తిన్నవల్లి, వెల్లూరు, బళ్లారి, కన్నూరు, తిరుచినాపల్లి, విశాఖపట్టణం. బెజవాడ, కడప, మధుర,

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.